


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 21-10-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 36 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన

విశాఖపట్నం: ఉత్తరాంధ్రలో తిత్లీ తుఫాను సృష్టించిన బీభత్సం మరవకముందే మరో తుఫాను పొంచి ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ నెల 22 తర్వాత కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని వాతవరణ శాఖ తెలిపింది. అండమాన్ సముద్రం, పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం 22,23 తేదీల నాటికి అల్పపీడనంగా బలపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అనంతరం అది వాయుగుండంగా మారుతుందని, తద్వారా కోస్తాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. బంగాళాఖాతంలో రాష్ట్రం మీదుగా ఏర్పడిన ఉపరితల ఆవర్తనం బలహీనపడుతోంది. అయితే సముద్ర మట్టానికి 3.1 నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో మరో ఉపరితల ఆవర్తనం ఉందని తెలిపారు. శనివారం, ఆదివారంతో తరువాయి 2లో..

## గుజరాత్ గొప్ప పుత్రుడు సర్దార్ పటేల్

- మేం నష్టపోయాం..
- నర్మదా ప్రాజెక్టు కారణంగా నష్టపోయాం..
- 72 గ్రామాల్లో ఆహారం వండుకోం..
- ఐక్యతా విగ్రహావిష్కరణపై గిరిజనుల నిరసన

గాంధీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా విగ్రహావిష్కరణపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. అటు కేంద్రం, ఇటు గుజరాత్ ప్రభుత్వం అక్టోబరు 31వ తేదీన ఘనంగా ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహాల్లో ఒకటైన ఐక్యతా విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఎదురు చూస్తున్న నేపథ్యంలో స్థానిక గిరిజనులు ఈ కార్యక్రమంపై నిరసన తెలుపుతున్నారు.

నర్మదా ప్రాజెక్టు కారణంగా తామెంతో నష్టపోయామనీ.. తమ నుంచి భూములు లాక్కున్నారని, సరైన పునరావాసాలు కల్పించలేదని, హామీ ఇచ్చినట్లుగా మరో ప్రాంతంలో భూమి, ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపిస్తూ దాదాపు 75వేల మంది గిరిజనులు ఆందోళన చేసేందుకు సిద్ధమయ్యారు. మోదీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టనున్నారు. తమ ప్రాంతంలోనే విగ్రహం ఏర్పాటు చేస్తున్నా, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోవడంతో ఆందోళనకు దిగుతున్నారు. అక్టోబరు 31న నర్మద జిల్లాలోని దాదాపు 72 గిరిజన గ్రామాల్లో సంతాప దినంగా పాటిస్తామని, ఆ రోజు ఇళ్లలో ఆహారం కూడా వండుకోమని గిరిజన నేతలు స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా గిరిజన గ్రామాల్లో ఎవరైనా చనిపోతే సంతాప దినంగా ఆ రోజు వంట చెయ్యరు.

ప్రభుత్వం మా హక్కులను కాలరాసింది. గుజరాత్ గొప్ప పుత్రుడు సర్దార్ పటేల్ పట్ల తమకు ఎలాంటి వ్యతిరేకత లేదు. ఆయనను ఎప్పటికీ గౌరవిస్తాం. మేము అభివృద్ధికి తరువాయి 2లో..



## బాధితులకు అండగా ఉంటా

### ధర్మం గెలిచేవరకు నా యుద్ధం ఆగదు
### నిరాశా నిస్పృహల్లో నుంచి పుట్టిందే జనసేన
### యువత జీవితాన్ని నిర్మించుకోవాలని సందేశం
### శ్రీకాకుళం జిల్లాలో పవన్ కళ్యాణ్



శ్రీకాకుళం: ఇటీవల టిట్లీ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన శ్రీకాకుళం జిల్లాలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా జాతీయ రహదారిపై ఉన్న ఓ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాల్లో పవన్ మాట్లాడారు. తాము కులాల మధ్య చిచ్చు పెట్టడానికి తరువాయి 2లో..

## రైల్వేను నిందించడం సరికాదు..

### ఏ సమాచారం ఇవ్వలేదు
### రైల్వే బోర్డు ఛైర్మన్ అశ్విని లోహాని



దిల్లీ: పట్టాల పక్కన దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రైల్వే అధికారులకు ఎలాంటి సమాచారం లేదని రైల్వే బోర్డు ఛైర్మన్ అశ్విని లోహాని ఓ ప్రకటనలో వెల్లడించారు. అమృత్‌సర్, మానావాలా రెండు స్టేషన్ల మధ్య ప్రాంతంలో ప్రమాదం జరిగిందని, అది లెవల్ క్రాసింగ్ కూడా కాదని అన్నారు. స్టేషన్ల తరువాయి 2లో..

## కేంద్రమే అడ్డుకుంటోంది

- ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై మొండిచేయి
- ఈ చర్యలు ప్రజాస్వామ్యానికే ముప్పు
- ఎంపీ సుజనాచౌదరి



విజయవాడ: కేంద్రంలో భాజపా ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగానే ఏపీకి నష్టం కలగించేలా వ్యవహరిస్తోందని ఎంపీ సుజనాచౌదరి ఆరోపించారు. కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించిన వివరాలను ఏపీ ప్రభుత్వం మెకాన్ సంస్థకు ఇవ్వలేదంటూ కేంద్ర ఉక్కు మంత్రి చౌదరి బీరేందర్‌సింగ్ ప్రకటించటం దారుణమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికి ఏడు పర్యాయాలు రాష్ట్ర ప్రభుత్వం మెకాన్‌కు సమగ్ర సమాచారం ఇచ్చిందన్నారు. కడపలో ఉక్కు తరువాయి 2లో..




## అవినీతిని ప్రశ్నిస్తే నాలుకలు కోస్తారా?



### అగ్రిగోల్డ్ బాధితుల కోసం నిరాహార దీక్ష చేస్తా
### ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ

అమరావతి : తెలుగు దేశం పార్టీ అవినీతిని ప్రశ్నిస్తే నాలుకలు కోస్తారా అంటూ ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ టీడీపీ నాయకులను తరువాయి 2లో..

## పోలీసులకు వెల్‌నెస్, ఫిట్‌నెస్ సెంటర్లు

### ఘనంగా అమరవీరుల సంస్మరణ సభలు .. ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్

విజయవాడ : విధి నిర్వహణలో అమరులైన వారి సంస్మరణ కోసం నేడు విజయవాడలో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ ఆర్పీ ఠాకూర్ తెలిపారు. ప్రతీ ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. దానిలో భాగంగానే గత వారం రోజులుగా రాష్ట్రంలో విద్యార్థులకు వ్యాస రచన వంటి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. దేశ వ్యాప్యంగా ఈ ఏడాది వివిధ ఘటనల్లో 440 మందికి పైగా మృతి చెందారని.. వీరిలో ఆరుగురు తెలుగు వారు ఉన్నారని డీజీపీ ప్రకటించారు. అమరులైన కుటుంబాలకు 3.85 కోట్లు అందజేశామని తెలిపారు. పోలీస్ కుటుంబాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని, హెల్త్ క్యాంపులను నిర్వహించి అనేక మందికి ఆరోగ్యాలను కాపాడే చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హోంగార్డ్స్ సంక్షేమం కోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రతీ జిల్లాలో పోలీస్ వెల్‌నెస్ సెంటర్లు, ఫిట్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు








# ఇస్తే పూర్తి అధికారాలు మాకే ఇవ్వండి

## అర్థా పర్థం ఇస్తామంటే కుదరదు?

న్యూఢిల్లీః జెట్ ఎయిర్వేస్ పూర్తి నియంత్రణను కోరుకుంటున్న టాటా గ్రూప్ ప్రస్తుతం ఉన్న ప్రమోటర్లు, గోయల్ స్థానం తొలగింపు మరియు వైమానిక సంస్థ యొక్క యాజమాన్యం మొత్తం తమకే కావాలని కోరింది. ఉమ్మడి నియంత్రణ కోసం చేసిన ఒక ప్రారంభ ప్రతిపాదనను తిరస్కరించింది. పూర్తిగా కొనుగోలు టాటాగ్రూప్ జెట్ ప్రతినిధులకు తమ స్పష్టమైన వైకిరిని తెలియజేసింది. మొత్తం కంపెనీ లేదా ఎయిర్ క్రాఫ్ట్, ఇతర విమానయానం-సంబంధిత అంతర్గత నిర్మాణం వంటి వాటికీ సంబంధించి పూర్తిగా కొనుగోలు చేయాలనే ఆసక్తిని కలిగి ఉన్నాం అని తెలిపింది. గోయల్ ఇదిలా ఉండగా, ప్రస్తుతం జెట్ కు చెందిన 51 శాతం వాటా కలిగిన గోయల్ ఈ ప్రతిపాదనకు సుముఖత వ్యక్తం చేయలేదని తెలుస్తోంది. టాటాగ్రూప్, జెట్ ఎయిర్వేస్ వాటాల విక్రయానికి ప్రారంభంలో చర్చలు జరిపాయని వార్తా పత్రికలు వెల్లడించింది. జెట్ ప్రతినిధులు టటా కు 26 శాతం, వైస్-చైర్మన్ షిప్ తో సహా కొన్ని బోర్డు-స్థాయి స్థానాలు ఇస్తామని వెల్లడించారు కానీ ఈ ప్రతిపాదన తిరస్కరించబడింది.

మొత్తం ఎయిర్‌లైన్స్‌ని కొనుగోలు చేయడానికి టాటాస్ ఆసక్తి చూపుతున్నాయి మరియు ఇప్పటికే ఉన్న వ్యాపారాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది అని ఒక అధికారి తెలిపారు. అధికార ప్రతినిధి మాట్లాడుతూ జెట్ ఎయిర్వేస్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ, సమాచారం పూర్తిగా ఊహాజనితమని, టాటా సన్స్ ప్రతినిధి మాట్లాడుతూ మార్కెట్ ఊహాగానాలు గురించి మేము స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. అనుకూలమైన ప్రతిపాదన టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్, జెట్ ఎయిర్వేస్ చైర్మన్ నరేష్ గోయల్‌ను మరో సరి కలుసుకొని టాటా కు మరింత అనుకూలమైన ప్రతిపాదన టేబుల్ పై పెట్టినట్లయితే చర్చలు ఇంకా కొనసాగుతాయి. టెక్సాస్కు చెందిన ప్రైవేట్ ఈక్విటీ దిగ్గజం టిపిజి క్యాపిటల్ కూడా జెట్ ఎయిర్వేస్ యొక్క యాజమాన్యం కోసం ఇదే విధమైన ప్రతిపాదనను తిరస్కరించింది.

యుఐఎల్‌కు చెందిన ఎతిహాద్ ఎయిర్వేస్ లో 24 శాతం వాటాను కలిగి ఉంది రెండు రౌండ్ల చర్చలు టిపిజి క్యాపిటల్ తో ఎయిర్‌లైన్స్ రెండు రౌండ్ల చర్చలు జరిపాయి, కాని ఆ హక్కులను నియంత్రించటం మరియు గోయల్ యొక్క డిమాండ్ను అంగికరించకపోవడం వంటి విభేదాలు కారణంగా ఈ చర్చ ఇంకా ఒక కొలిక్కి రాలేదు దీనిపై టిపిజి ప్రతినిధి వ్యాఖ్యానించడానికి నిరాకరించారు. జీతాలు ఆలస్యం పైలెట్లు మరియు కీలక కార్యనిర్వాహకులకు జీతాలు ఆలస్యం చేసిన జెట్, వ్యూహాత్మక మరియు ఆర్థిక మదుపుదార్లతో ఆస్తులు విక్రయించటానికి మరియు దాని వ్యాపారంలో ప్రధాన విభాగాన్ని కాపాడుకునేందుకు చర్చలు జరిపింది. జెట్ ప్రివిలేజ్, తరచుగా ఉన్న ఫ్లైయర్ వ్యాపారాన్ని విక్రయించడానికి తన ప్రణాళిక ను స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.

విస్టారా టాటా గ్రూప్ మర్లాడుతూ ఎయిర్ ఇండియా దశాబ్దాల క్రితం స్థాపించిన సంస్థ అని ఇది రెండు విమానయాన జాయింట్ వెంచర్లను కలిగి ఉంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్ విస్టారా మరియు మరొకటి మలేషియా బడ్జెట్ వైమానిక ఎయిర్ ఏసియా తక్కువ ఖర్చుతో నడిచే క్యారియర్.

# ప్రచారం కోసమే పథకాలు ప్రవేశపెట్టేవారు

## యూపీఏపై మోదీ విమర్శలు

ముంబయి: గత యూపీఏ ప్రభుత్వాల హయాంలో ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశంతో కాకుండా ఓ కుటుంబ ప్రచారం కోసమే పథకాలు ప్రవేశపెట్టేవారని, అందుకే వాటన్నింటికీ నెహ్రూ-గాంధీ అంటూ పేర్లు పెట్టారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ రోజు మహారాష్ట్రలోని షిర్డీలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏజే) ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలతో ఆయన ముఖాముఖిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలోనూ పథకాలు ప్రవేశపెట్టారు. కానీ, ఓ కుటుంబ ప్రచారం కోసమే వాటిని తీసుకొచ్చారు. ఓటు బ్యాంకు కోసమే ప్రయత్నించారు. మీకు విద్యుత్ కలెక్షన్లు ఇవ్వడం, మరుగుదొడ్లు నిర్మించడం, గ్యాస్ కలెక్షన్లు, నాణ్యతతో ఇళ్లు నిర్మించి ఇవ్వడం వంటి వాటి గురించి వారు ఆలోచించలేదు. ఏదైనా ఓ ప్రాజెక్టును ప్రారంభించాలంటే దాని వల్ల తమకు రాజకీయపరంగా వచ్చే లాభాల గురించి ఆలోచించేవారు. కానీ మేము ప్రజలకు ఉపయోగపడాలని మాత్రమే ఆలోచిస్తున్నాం అని విమర్శించారు. యూపీఏ 10 ఏళ్లు అధికారంలో ఉండి కేవలం 25 లక్షల ఇళ్లు మాత్రమే నిర్మించి ఇచ్చింది. కానీ, మా ప్రభుత్వం నాలుగేళ్లలో 1.25 కోట్ల ఇళ్లు నిర్మించింది. గత ప్రభుత్వమే ఇప్పుడు కూడా అలాగే ఉంటే ఇన్ని ఇళ్లు నిర్మించడానికి మరో 20 ఏళ్ల సమయం తీసుకునేది. అంటే పేదలు తమ సొంతింటి కలను నెరవేర్చుకోవడానికి మరో 20 ఏళ్లు ఎదురుచూడాల్సి వచ్చేది. ఎన్డీఏ హయాంలో దేశంలో ఎంతో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింది అని మోదీ అన్నారు. ఉత్తర మహారాష్ట్రతో పాటు మరాఠ్వాడలో కరవు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం సాయం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.ల మోదీ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్.. ఆయన అసత్యాలు చెబుతున్నారని మండిపడింది. యూపీఏ హయాంలో ప్రతి ఏడాది 25 లక్షల ఇళ్ల నిర్మాణం జరిగింది. కానీ, మోదీ ఈ లెక్కలను తప్పుగా ప్రచారం చేస్తూ దేశ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ చవాన్ విమర్శించారు. అలాగే, ప్రస్తుతం ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్ల విషయంలోనూ ప్రధాని తప్పుడు లెక్కలు చెప్పారని ఆయన ఆరోపించారు.

మొదటి పేజీ తరువాయి

## కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన

దేశం నుంచి నైరుతి రుతుపవనాలు వెళ్లిపోతాయని... ఆ తర్వాత ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఏది ఏమైనప్పటికీ ఈ వార్త కోస్తాంధ్ర ఉత్తరాంధ్ర ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇప్పటికే తిత్లీ తుఫానుతో సర్వం కోల్పోయామని మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయనే వార్త వినిపిస్తుండటంతో ఆందోళనగా ఉందని అక్కడి ప్రజలు చెబుతున్నారు .వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది.

## గుజరాత్ గొప్ప పుత్రుడు సర్దార్ పటేల్

కూడా వ్యతిరేకం కాదు. కానీ ఈ ప్రభుత్వం అభివృద్ధి పనులు అంటూ గిరిజనులకు అన్యాయం చేస్తోంది అని ఓ గిరిజన నేత పేర్కొన్నారు. గిరిజన గ్రామాలు గల 9 జిల్లాలు తమ ఆందోళనలో పాల్గొంటున్నాయని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వంద చిన్న, పెద్ద గిరిజన సంఘాలు ఈ ఆందోళనకు మద్దతిస్తున్నట్లు తెలిపారు. 31వ తేదీన పాఠశాలలు, విద్యాసంస్థలు, కార్యాలయాలు మూసేయడంతో పాటు గిరిజన గ్రామాల్లో ఇళ్లలో ఆహారం కూడా వండుకోరని చెప్పారు.

నర్మదా ప్రాజెక్టు ప్రభావం 72 గ్రామాలపై పడగా.. అందులోనూ 32 గ్రామాలపై మరింత అధికంగా పడింది. 19 గ్రామాల ప్రజలు తమకు ఇంకా పునరావాసం కల్పించలేదని చెప్తున్నారు. కొన్ని గ్రామాల ప్రజలు తమకు నష్టపరిహారం మాత్రమే ఇచ్చారని ఆరోపిస్తున్నారు. కొందరు గిరిజనులు భూసేకరణను వ్యతిరేకిస్తున్నారని, నష్టపరిహారం ఇచ్చినా తీసుకోవడం లేదని నర్మదా ట్రైబ్యునల్ అథారిటీ తెలిపింది. భూమి కేటాయించిన వారు కూడా తమకు అందిన భూమి పట్ల సంతృప్తిగా లేరని అంటోంది. రాలేదని పవన్ కళ్యాణ్ స్పష్టంచేశారు. టిట్లీ తుపాను ధాటికి ఉద్దానం ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని చెప్పారు. సామాన్యంగా పండుగలు కుటుంబాలతో జరుపుకొంటామని.. మీరే నా కుటుంబమని, అందుకే మీ దగ్గరకు వచ్చానని బాధితులతో పవన్ అన్నారు. ఈ సందర్భంగా పవన్.. చంద్రబాబు సర్కారుపై తీరుపై మండిపడ్డారు. యువత భృతిని కోరడంలేదని, తమ జీవితం తాము నిర్మించుకునే అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నారన్నారు. నిరాశా నిస్పృహల్లో నుంచి పుట్టిందే జనసేన అని ఆయన పేర్కొన్నారు. యువతలో ఎంతో ఆవేదన ఉందన్నారు. తాను రాజకీయం చేయడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు అండగా ఉండేందుకే వచ్చానన్నారు. కోనసీమ లాంటి ఉద్దానం తుఫానుతో నాశనమైందని.. 25 సంవత్సరాలు వెనక్కి పోయిందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సర్వం కోల్పోయిన రైతులను పెత్తందారులు భూములు అడుగుతున్నారని తమ దృష్టికి వచ్చిందని, వారంతా ఎక్కడికి పోతారంటూ ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు తాను రాలేదని, బాధితులకు అందుతున్న సహాయం పర్యవేక్షించేందుకు సామాన్యుడిగా వచ్చినట్లు పేర్కొన్నారు. కేరళలో తుఫాను బాధితులకు కోట్ల రూపాయల సహాయం అందించారని, వెనుకబడిన ప్రాంతం ఉద్దానానికి సాయం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. జిల్లాలో జరిగిన విపత్తు వల్ల వలసలు పెరిగే అవకాశం ఉందని, జిల్లావాసులకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ప్రజల కన్నీళ్లు, కష్టాలు ప్రభుత్వానికి అర్థం కావాలన్నారు. ప్రజల సంక్షేమం కోసం ఎవరితోనైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్లు పవన్ చెప్పారు. యువతకు 25 సంవత్సరాల భవిష్యత్తు నిర్మించేందుకు జనసేన పోరాటం చేస్తుందని వ్యాఖ్యానించారు. కురుక్షేత్రం లాగా ధర్మం గెలిచేవరకు తన యుద్ధం ఆగదని పవన్ కళ్యాణ్ అన్నారు. 2019 ఎన్నికల్లో మార్పులు తీసుకువస్తామని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం ఎవరితోనైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని వివరించారు. తుఫాను బాధితులకు టీడీపీ సాయం చేయకపోతే జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత సంపూర్ణ న్యాయం చేస్తుందని అన్నారు.

కాగా, టీటీడీ మాజీ ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు పిళ్లా శ్రీనివాస్‌తో పాటు మరికొందరు జనసేన పార్టీలో చేరారు. చదలవాడ లాంటి నాయకులు జనసేనలోకి రావడం పార్టీకి మరింత బలాన్నిచ్చిందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సమాజ హితం కోరుకునే వారిని పార్టీ ఆహ్వానిస్తోందని అన్నారు. అంతకు ముందు మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్‌తో కలిసి దుర్గాదేవికి పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రైల్వేను నిందించడం సరికాదు..

మధ్య ప్రాంతాల్లో పట్టాలపై రైళ్లు నిర్ణీత వేగంతో వెళ్తాయని, ప్రజలు ట్రాక్‌లపైకి వస్తారని ఊహించబోమని పేర్కొన్నారు. అలాంటి ప్రాంతాల్లో రైల్వే స్టాఫ్ కూడా ఉండరని అన్నారు. లెవల్ క్రాసింగ్‌ల వద్ద మాత్రమే రైల్వే సిబ్బంది ఉండి, ట్రాఫిక్‌ను నియంత్రిస్తారని చెప్పారు. రైల్వే సిబ్బందిని ఎందుకు అప్రమత్తంగా ఉంచలేదని అడిగిన ప్రశ్నకు లొహాని పై విధంగా స్పందించారు.

జలంధర్-అమృత్‌సర్ రైలు నిర్ణీత వేగంతోనే ప్రయాణిస్తోందని, రైలును ఆపేందుకు డ్రైవర్ అత్యవసర బ్రేక్స్ కూడా వేసినట్లు తెలిసిందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనపై రైల్వేను నిందించడం సరికాదని అన్నారు. ట్రాక్స్ పక్కన ఉత్సవాల నిర్వహణ గురించి తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, తమ నుంచి ఎలాంటి అనుమతి కోరలేదని చెప్పారు. రైల్వే స్థలానికి ఆనుకుని ఉన్న ప్రైవేటు స్థలంలో ఉత్సవాలు జరిగినట్లు లొహాని తెలిపారు. పట్టాలపైకి రావొద్దని ప్రజలకు అవగాహన కల్పించేందుకు తాము ప్రచార కార్యక్రమాలు చేపడుతూనే ఉన్నామని, వాటిని మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. గత రాత్రి ఆయన ఘటనా స్థలాన్ని సందర్శించారు.

అమృత్‌సర్ స్థానిక అధికారులకు ఈ ఉత్సవాల గురించి సమాచారం ఉందని, మంత్రి భార్య కూడా కార్యక్రమానికి హాజరయ్యారని, వారు తగిన జాగ్రత్తలు తీసుకోలేదని రైల్వే అధికారులు స్థానిక యంత్రాంగాన్ని నిందించారు. ఇది నిబంధనలను అతిక్రమించి ప్రజలు రైలు పట్టాల పైకి వచ్చిన ఘటన అని తెలిపారు. స్థానిక యంత్రాంగమే దీనికి బాధ్యత వహించాలని రైల్వే అధికారి అన్నారు. ప్రజలు గుమిగూడి ఉంటే రైలు ఎందుకు ఆపలేదని ప్రశ్నించగా.. టపాసులు కాల్చడం వల్ల ఆ ప్రాంతంలో పొగ అలుముకుందని, డ్రైవర్‌కు ఎదురుగా ఏం జరుగుతున్నదో సరిగా కనిపించలేదని తెలిపారు. సహాయక చర్యల్లో స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు.

పంబాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో జోడా ఫాఠక్ ప్రాంతంలోని ఓ మైదానంలో నిర్వహించిన దసరా ఉత్సవాలు విషాదం నింపిన సంగతి తెలిసిందే. పట్టాలపై నిలబడి రావణదహనం చూస్తుండగా జలంధర్-అమృత్‌సర్ రైలు దూసుకెళ్లి 61 మంది ప్రాణాలు కోల్పోయారు.

## కేంద్రమే అడ్డుకుంటోంది

పరిశ్రమ ఏర్పాటుకు కావాలనే కేంద్రం ఆటంకాలు సృష్టిస్తూ కాలయాపన చేస్తోందన్నారు. ఎన్డీఏ నుంచి బయటకు వచ్చాక కేంద్రం ఏపీ పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. భాజపా చర్యల వల్ల ప్రజాస్వామ్యానికే ముప్పు వాటిల్లేలా ఉందని అన్నారు.

## అవినీతిని ప్రశ్నిస్తే నాలుకలు కోస్తారా?

ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అగ్రిగోల్డ్ బాధితుల కోసం వారం రోజుల రిలే నిరాహార దీక్షలు చేపడుతామన్నారు. ఏపీలో అవినీతి పాలన జరుగుతోందని విమర్శించారు. ఏపీకి ద్రోహం చేసిన కాంగ్రెస్‌తో చంద్రబాబు పొత్తు పెట్టుకోవటం హాస్యాస్పదమన్నారు. హాయ్ లాండ్ కాజేసేందుకు చంద్రబాబు ఏకంగా అగ్రిగోల్డ్‌ను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. పోలీసు భద్రత లేకుండా టీడీపీ నేతలు ప్రజల్లో తిరగలేరని ఎద్దేవా చేశారు. మరోసారి టీడీపీకి అధికారం కట్టబెడితే ఏపీని చంద్రబాబు అమ్మేస్తారని చెప్పారు. కేంద్రం ఇచ్చిన నిధులను టీడీపీ నేతలు దోచుకున్నారని ఆరోపించారు.

# 2011 స్థాయికి పడిపోయిన ఫారెక్స్ నిల్వలు



ముంబయి: భారత్ విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఏడేళ్ల కనిష్ఠ స్థాయికి పతనమయ్యాయి. రూపాయి విలువ పడిపోకుండా డాలర్ల విక్రయం జరపటంతో ఈ పరిస్థితి తలెత్తింది. ఈ నెల 12 నాటికి ఏడు రోజుల్లో 5.14 బిలియన్ డాలర్లను రిజర్వ్ బ్యాంక్ విక్రయించింది. మరికొన్నాళ్లు ఈ విక్రయం కొనసాగవచ్చని నిపుణులు చెబుతున్నారు. రూపాయి విలువను కాపాడటానికి ఆర్‌బీఐ రంగంలో దిగటంతో ఈ చర్యలు చేపట్టారు. 2002 తర్వాత రూపాయి విలువ ఇంతలా దిగజారడం ఇదే తొలిసారి. ఆరునెలల నుంచి ఏకధాటిగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోంది. మరో పక్క బాండ్, ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడిదారులు తరలిపోతున్నారు. దీంతో కరెంట్ ఖాతా లోటు పెరిగిపోవచ్చని నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చమురు ధరలు, అమెరికాలో వడ్డీరేట్లు పెరగడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మరోపక్క బ్యాంకులకు భారీగా మొండిబకాయిలు పేరుకుపోవడం పరిస్థితి మరింత దిగజారింది.

# కన్నాను విమర్శించే స్థాయి బుద్ధాకు లేదు

అమలాపురం : తన సోదరుడితో కాల్ మనీ, భూ దందా వ్యవహారం నడిపిన ప్రభుత్వ విప్ బుద్దా వెంకన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను విమర్శించే స్థాయి లేదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్‌కుమార్ అన్నారు. బీజేపీ నేతలు కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ జీ.వి.ఎల్.నరసింహారావులపై మండిపడటాన్ని ఖండిస్తూ గడిచిన నాలుగేళ్లుగా బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పుడు ఆ పార్టీ స్థాయి తెలియ లేదా అని ప్రశ్నించారు. నాలుగేళ్లు బీజేపీతో సఖ్యతగా మెలిగి రాష్ట్రానికి కేంద్ర నిధులు తీసుకువచ్చిన తెలుగుదేశం పార్టీకి ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి తెగతెంపులు చేసుకుని విమర్శించడం తగదని అన్నారు. తన సోదరుడు నాగేశ్వరరావుతో అనేక దందాలకు పాల్పడి అనేక ఆరోపణలను ఎదుర్కొంటున్న బుద్దా ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని ఘాటుగా విమర్శించారు. కేంద్ర నేత అమిత్ షా, రాష్ట్ర అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజులపై భౌతికదాడులకు తెలుగుదేశం పార్టీ యత్నించిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. టిడిపి నాయకుల అవినీతి, లొసుగులు ఒక్కొక్కటి బయటపడుతుంటే తట్టుకోలేక నిరాధార ఆరోపణలు, వ్యాఖ్యాలు చేస్తున్నారన్నారు. ఐటి దాడులు చేస్తున్నప్పుడు సిఎం రమేష్ అవినీతి సొమ్ము లేకపోతే ఇబ్బంది లేదు కదా? అవినీతి సొమ్ము ఉంది కాబట్టే ఆవేశ పూరితంగా కేంద్రంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అవినీతి ఏ స్థాయిలో పెరిగిందో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, తాజాగా విజయవాడ ఆటోనగర్ ప్రాంతంలో రూ.25కోట్ల జల వనరుల శాఖ స్థలం 93సెంట్లను ఏడాదికి రూ.వెయ్యి లీజుకు 33ఏళ్ల పాటు కట్టబెట్టి టీడీపీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నారన్నారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఐటి విభాగం దగ్గరున్న సమాచారం ఆధారంగా వారు పని చేసుకునిపోతున్నారే తప్ప దాంట్లో బీజేపీ పాత్ర ఏముంటుందని ప్రశ్నించారు. తప్పు చేస్తున్న నేతలను ప్రశ్నించకుండా చట్ట ప్రకారం పనిచేస్తున్న ఐటి శాఖపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. తితలీ తుఫాన్ బాధితులను రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రామ్‌మాధవ్‌లు పర్యటించి పరామర్శించిన విషయం మరిచి చంద్రబాబు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. బాధితుల సాయం అందించేందుకు కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారని గుర్తు చేసారు.

# ఆర్సెలర్ చేతికి ఎస్సార్ స్టీల్..?

ముంబయి: ఆర్సెలర్ మిత్తల్ ప్రతిపాదించిన రుణ పరిష్కార ప్రణాళికకు ఎస్సార్ స్టీల్ రుణదాతలు అంగీకారం తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన రుణ పరిష్కార ప్రణాళికల్లో ఇదే అతిపెద్ద బిడ్. ఈ బిడ్ విలువ సుమారు రూ.42,000 కోట్లు. ఎస్సార్ స్టీల్ కమిటీ ఆఫ్ క్రెడిటార్స్ ఇప్పుడు దీనికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్ నుంచి ఆమోద ముద్ర తెచ్చుకోవాల్సి ఉంది. ఇటీవలే ఆర్సెలర్ మిత్తల్, వేదాంతా గ్రూపుల రుణప్రణాళికను కమిటీ ఆఫ్ క్రెడిటార్స్ పరిశీలించింది. ఇప్పటి వరకు వచ్చిన బిడ్లలో ఈ రెండు కంపెనీలవే తుదివరకు నిలిచాయి. నుమెటల్ మారిషస్ సంస్థ బిడ్‌కు అర్హత సాధించలేకపోయింది. ఎస్సార్ స్టీల్ గత ప్రమోటర్లు ఈ కంపెనీలో ఉండటమే దీనికి కారణమని భావిస్తున్నారు. ఆర్సెలల్ మిత్తల్ దీనికి రూ.38,000 కోట్ల మేరకు రుణ ప్రణాళికను ప్రతిపాదించింది. కానీ ఆ తర్వాత రూ. 42,000 కోట్లకు పెంచారు. దీంతో ఇక మరో విడత బిడ్డింగ్‌ఉండకపోవచ్చని ఓ బ్యాంకర్ తెలిపారు.

### శాస్త్రోక్తంగా

# చండీ హోమం





చెన్నై : జార్జిటౌనులోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం (ఎస్‌కేపీడీ)లో మహార్నవమి సందర్భంగా నిర్వహించిన చండీ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయంలో ఈ నెల 10 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా వేద పండితులు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వేద పారాయణాలతో వేడుకలకు శుభారంభం పలికారు. ఆలయ ప్రధానార్చకులు భాస్కర పంతులు మూలవిరాట్టు, ఉత్సవ మూర్తికి త్రికాల అభిషేకాలు చేశారు. ధూప దీప ఆరాధనలు నిర్వహించారు. ఉత్సవ ఉభయ దారులను నిర్వాహకులు సత్కరించారు. అనంతరం వేద పండితులు సుధాకర శర్మ సారథ్యంలో భాస్కర పంతులు చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా చేపట్టారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన హోమానికి దేవాలయ వంశ పారంపర్య ధర్మకర్త కొల్లా వేంకట చంద్రశేఖర్తోపాటు పాలక మండలి సభ్యులు ఊరా ఆంజనేయులు, నాళం శ్రీకాంత్, డాక్టర్ జీ విజయకుమార్, ఊటుకూరి శరత్‌కుమార్, దేసు లక్ష్మీనారాయణ, గుగ్గిలం రమేష్‌లు దంపత్ సమేతంగా పాల్గొని హోమ ద్రవ్యాలను సమ కూర్చారు. అనంతరం సుమంగళి పూజ నిర్వ హించారు. దాదాపు వేయిమంది మహిళలకు సుమంగళి ద్రవ్యాలను బహూకరించారు. ఆలయ సిబ్బందికి నూతన వస్త్రాలను అందించి నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఉత్సవమూర్తిని సురభి వాహనంపై చండీమాతగా నేత్రపర్వంగా అలంకరించారు. మూలవిరాట్టును స్వర్ణా భరణాలు, పలురకాల పుష్పాలతో కనువిందుగా తీర్చిదిద్దారు. రాత్రి 8:40 గంటలకు నిర్వహించిన అమ్మవారి గుండ ప్రవేశాన్ని తిలకించేందుకు నగరంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిట లాడింది. భక్తుల సౌకర్యార్థం మహా మండపంలో పలుచోట్ల బుల్లితెరలు ఏర్పాటు చేశారు. పలువురు భక్తులు కన్యకా పరమేశ్వరి దండకాన్ని వల్లె వేయగా, హాలులోని భక్తులు శరభ అంటూ నినదించారు. శ్రేష్ఠ సేవా సంఘు సభ్యులు తమవంతు సహకారం అందించారు. కార్యదర్శి కొల్లు రవీంద్రనాథ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# రాహుల్ చెప్పినవి పచ్చి అబద్ధాలు

హైదరాబాద్: తెలంగాణ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల్ని మంత్రి కేటీఆర్ ఖండించారు. ఆయన ప్రసంగంలో అసత్యాలు, అర్ధసత్యాలు తప్ప వాస్తవం పొరపాటున కూడా లేదన్నారు. కాంగ్రెస్ చరిత్రేంటో అందరికీ తెలుసన్నారు. అంబేడ్కర్ ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు పేరు మార్చామనడం శుద్ధ అబద్ధమన్నారు. అంబేడ్కర్‌ను తెరాస ప్రభుత్వం అవమానించిందనడం దుర్మార్గమని.. ఆ మహనీయుడికి కాంగ్రెస్ఇచ్చిన గౌరవమేంటో అందరికీ తెలుసన్నారు. అంబేడ్కర్‌కు భారతరత్న పురస్కారం కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. అంబేడ్కర్ చనిపోయిన తర్వాత 34 ఏళ్లకు వీపీ సింగ్ ప్రభుత్వమే భారతరత్న ప్రకటించింది గానీ.. కాంగ్రెస్ ప్రభుత్వం కాదన్నారు. నీళ్ల కోసం తెలంగాణ ప్రజలు పెట్టుకున్న కన్నీళ్లను స్వయంగా చూసిన కేసీఆర్.. తెలంగాణ ఏర్పడ్డాక సాగునీరు, తాగునీటిని ప్రజలకు శరవేగంగా అందించాలనే ఉద్దేశంతో ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు డిజైన్‌లో తప్పిదాలను సవరించే క్రమంలో విశ్రాంత ఇంజినీర్లు, మేధావులను సంప్రదించారని వివరించారు. అంతే తప్ప తాము అంబేడ్కర్ పేరును తొలగించలేదన్నారు. మహనీయులను గౌరవించుకొనే సంస్కారం తమకుందన్నారు.

# దిల్లీలో మళ్లీ పొగ

న్యూదిల్లీ: ఏటా చలికాలంలో దేశ రాజధానిని పట్టి పీడిస్తున్న కాలుష్యం రక్కసి ఈ సారి కూడా అదే స్థాయిలో విరుచుకుపడుతోంది. శనివారం నాటికి దిల్లీలో గాలి నాణ్యతా సూచీ (ఏక్యూఐ) 337 పాయింట్లు నమోదై ఈ ఏడాది గరిష్ఠ స్థాయికి చేరింది. ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరమని కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) హెచ్చరించింది. హరియాణా, పంజాబ్ రాష్ట్రాల్లో పంట కోతల అనంతరం వ్యర్థాలను భారీగా తగలబెట్టడమే ఈ కాలుష్యానికి కారణమని అధికారులు తెలిపారు.

దిల్లీ నగరంలో ఆనంద్ విహార్, డీటీయూ, ముంద్కా, నరేలా, నెహ్రూనగర్, రోహిణీ వంటి 31 ప్రాంతాల్లో ఏక్యూఐ అత్యంత దారుణంగా ఉంది. వీటిల్లో రెండు చోట్ల గాలి నాణ్యతా సూచీ 414, 402 పాయింట్లు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. రాబోయే రోజుల్లో కాలుష్య స్థాయి మరింత పడిపోయే అవకాశముందని సీపీసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. దిల్లీలో గాలి వేగం తక్కువగా ఉండడం కూడా కొంత ప్రతికూలమని వెల్లడించారు. కాలుష్యం దృష్ట్యా ప్రభుత్వంతో చర్చించి కాలుష్య నివారణ చర్యలు తీసుకునేందుకు శుక్రవారం సుప్రీంకోర్టు పర్యావరణ పరిరక్షణ అథారిటీని నియమించింది. కాలుష్యం పెరుగుదలపై శుక్రవారం స్పందించిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నగరం త్వరలో గ్యాస్ ఛాంబర్ కానుందని హెచ్చరించారు. పంట వ్యర్థాలను తగలబెడుతున్న పంజాబ్, హరియాణా రాష్ట్రాలు తమ రైతులను కట్టడి చేయడం లేదని విమర్శించారు.

# స్వైన్‌ఫ్లూ వ్యాధిపట్ల ప్రజలను అప్రమత్తం చేయండి

- పారిశుధ్యాన్ని పక్కాగా నిర్వహించండి
- జ్వరం సోకిన వారు డాక్టర్‌ను సంప్రదించాలి
- యం.యస్.ఎఫ్-1, యం.యస్.ఎఫ్-2ల సందర్శన
- సోర్స్ సెగ్రిగేషన్‌పై ఇంటింటికి వెళ్ళి తెలియజేయండి
- కంపోస్ట్ తయారీకి సన్నద్ధం కావాలి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: స్వైన్ ఫ్లూ వ్యాధిపట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. యం.యస్.ఎఫ్-1 నుండి శనివారం ఉదయం ఆయన అధికారులు, సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వైన్ ఫ్లూ పట్ల ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోనేలా చైతన్యవంతం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ సమయంలో ఏక్టివ్, ప్యాసివ్ సర్వయిలెన్స్ ద్వారా తగ్గించగలిగి నట్లు అభిప్రాయపడ్డారు. అదేతరహాలో స్వైన్‌ఫ్లూ వ్యాధి సోకకుండా, ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు చేతులను సబ్బుతో కడుగుకొనేలా చూడాలని పేర్కోన్నారు. దగ్గినా, తుమ్మినా నోటికి, ముక్కుకు గుడ్డ లేదా టిష్యూ పేపర్ అడ్డం పెట్టుకొనేలా తెలియజెప్పాలని సూచించారు. ఫ్లూ లక్షణాలున్నవారు ఇతరులకు ఒక మీటర్ దూరంలో ఉండాలని, జనసమూహం ఉన్న ప్రాంతాలకు వెళ్ళడం తగ్గించాలని పేర్కోన్నారు. కళ్ళు ముక్కు నోటిని తాకడానికి ముందు, తరువాత చేతులు సబ్బుతో శుభ్రపరచుకోవాలని సూచించారు. కర చాలనాలు, ఆలింగనాలు చేసుకోరాదని, వ్యాధి నివారణ కోసం హెూమియో మందు వాడినా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, వెంటనే వైద్యులను సంప్రదించాలని పేర్కోన్నారు. వ్యాధి సోకినపుడు ఎక్కువగా ద్రవపదార్థాలు, పోషకాహారాలు తీసుకోవాలని సూచించారు. 5 సంవత్సరాలలోపు పిల్లలు, గర్భిణీలు, 65 సంవత్సరాలు పై బడిన వృద్ధులు, బ్రోంకైటిస్, హైపర్‌టెన్షన్, డయాబెటీస్, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు, కాలేయవ్యాధులు ఉన్నవారు, అధిబరువు ఉన్న వారికి వ్యాధి సోకే అవకాశముందని పేర్కోన్నారు.

ఛాతివ్యాధుల ఆసుపత్రి, కింగ్‌జార్జి ఆసుపత్రి, పోర్ట్ గోల్డెన్ జూబ్లి ఆసుపత్రి, పోర్ట్ హెల్త్ అధారిటీ, స్టీల్‌ప్లాంట్ ఆసుపత్రి, రైల్వే ఆసుపత్రి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రులలో స్క్రీనింగ్ సెంటర్స్ ఉన్నాయని తెలిపారు. తోలుత యం.యస్.ఎఫ్-1, 2 కేంద్రాలను సంద ర్శించి పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని పేర్కోన్నారు. సోర్స్ సెగ్రిగేషన్ పై ఇంటింటికి వెళ్ళి చెప్పాలని కంపోస్ట్ తయారీకి సన్నద్ధం చేయాలని సూచించారు. క్లోజ్‌డ్ కంపేక్టర్ యార్డ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. గార్బేజ్ తూకం యంత్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. సీయింగ్ మెషీన్‌ను కంపోస్ట్ జల్లెడ పట్టడానికి వినియోగించాలని సూచించారు. పర్యటనలో సి.యం.ఓ.హెచ్ డాక్టర్ ఏ.హేమంత్, ఇ.ఇ గణేష్‌కుమార్, వెంకటి, డి.ఇలు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఏ.ఇ మెకానికల్ సత్యశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న సమారాధనతో సమస్తశాంతి

- ఘనంగా దుర్గా నవ రాత్రులు ముగింపోత్సవం
- పాల్గొన్న వైఎస్ఆర్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్



విశాఖపట్నం: అన్న సమారాధనతో సమస్త శాంతి నెలకొంటుందని వైఎస్ఆర్ సీపీ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. హనుమంత వాక వద్ద నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రుల ముగింపోత్సవం సందర్భంగా 3వ వార్డు పరిధిలో హనుమంతు వాక వద్ద అన్న సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో సామూ హికంగా నిర్వహించే పూజా కార్యక్రమాలలో వినాయక నవరాత్రులు తర్వాత దుర్గానవరాత్రులు ప్రధానమైనవిగా పేర్కొన్నారు. జాతి, కులాలతో సంబంధం లేకుండా సామూహికంగా ఈ పూజా కార్యక్రమాలలో అందరూ సామూహికంగా పాల్గొని అమ్మవారి కృపాకటాక్షములను పొందుతారని వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. పూజ అనంతరం మధ్యాహ్నం 3వ వార్డు పరిధిలో హనుమంతు వాక వద్ద న్యూ ట్రెండ్ యూత్ ఆధ్వర్యంలో దుర్గామాత ఉత్సవాల సందర్భంగా అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి తీర్థప్రసాదములు అందరూ స్వీకరిస్తే అమ్మ కృపాకటాక్షములు కలిగినట్లేనన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన యూత్ కమిటీని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ధూళి రఘు, పట్నాల శ్యామ్, భుజంగరావు, ప్రవీణ్, శివ, నాని, రాజేష్, కోటి, బంగారి తదితరులు పాల్గొన్నారు.

## కనులవిందుగా

# అప్పన్న జమ్మివేట ఉత్సవం





సింహాచలం : శ్రీ వరహాలక్ష్మినరసింహస్వామి వారి దసరా నాడు ప్రతీ సంవత్సరం నిర్వహించే జమ్మివేట ఉత్సవం కన్నుల విందుగా అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా స్వామివారి ఉత్సవమూర్తి ని రామావతారంలో అలంకరించి పల్లకిలో సాయంత్రం మెట్లమార్గం గుండా కొండ ద్రిగువ పులతోటకి చేరుకోగా మంటపంలో స్వామివారు వెంచేసి ఆర్చక స్వాములు వైదికులు జమ్మివేట ఉత్సవంలో భాగంగా జమ్మి వృక్షానికి ప్రత్యేకపూజలు చేసి జమ్మివేట ఉత్సవం కడురమ్యంగా నిర్వహించారు అనంతరం స్వామివారు భక్తులకు రామా వతారంలో దర్శించుకుని తీర్థప్రసాదములు అందుకున్నారు అనంతరం స్వామివారు అశ్వ వాహనంపై భక్తులకు దర్శనమివ్వగా తిరువీధి ఉత్సవం నిర్వహించి అనంతరం మెట్లమార్గం గుండా సింహగిరికి స్వామి చేరుకున్నారు ఉత్సవాన్ని పురస్కరించుకుని పులతోట విద్యుత్ దీప ఆలా అలంకరణతో రంగుల హరివిల్లులతో వాటర్ ఫౌంటైన్స్ కోలా టం వివిద సంస్కృతిక ప్రదర్శనలతో కన్నుల వైభవంగా ఉత్సవం నిర్వహించారు

ఈ ఉత్సవానికి మనవవనరుల శాఖమంత్రి గంటా శ్రీనివసరావు ముఖ్య అతిథిగా హజరై రావణ దహన కార్యక్రమానికి హజరై రావణా సురుని బోమ్మకి నిప్పట్టించారు అనంతరం స్వామిని దర్శించుకుని జమ్మి చెట్టును దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ కె .రామచంద్రమోహన్ ,విజేఫ్ అధ్యక్షుడు గంట్లశ్రీనుబాబు ఇతరులు పాల్గొన్నారు.

# జనసేనలోకి సుందరపు విజయ్‌కుమార్



యలమంచిలి రూరల్: యలమంచిలి టీడీపీ కీలక నేత సుందరపు విజయ్‌కుమార్ పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీకాకుళంలో పవన్ పార్టీ కండువా వేసి సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ యలమంచిలి విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి పార్టీలోకి చేరినట్లు తెలిపారు. ప్రజల కోసం నిరంతరం అండగా ఉంటానన్నారు. విశాఖజిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## కుస్తీ పోటీలకు

## గురుకుల కళాశాల విద్యార్థికి బంగారు పతకం

కొయ్యూరు: రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలకు కాకరపాడు గురుకుల కళాశాల విద్యార్థి లోత వరప్రసాద్ బంగారు పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 6వ తేదీన చిత్తూరులో జరిగిన పోటీల్లో వరప్రసాద్ బంగారు పతకం సాధించాడు. త్వరలో ఢిల్లీ, హరియాణాల్లో జరిగే జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ అంబటి నూకరాజు తెలిపారు. ఎం.మాకవరం గ్రామానికి చెందిన వరప్రసాద్ నిరుపేద కావడంతో రూ.18వేలు ఆర్థిక సాయం అందించారు. వరప్రసాద్‌ను గిరిజన సంక్షేమ సహాయాధికారి శ్రీనివాస్, ఎంఇఒ బోడంనాయుడు, ఎంపిడిఒ రెహమాన్, తహశీల్దార్ నైటింగేల్, కళాశాల ప్రిన్సిపాల్ సత్యరాజులు, ఎం.మాకవరం మాజీ సర్పంచ్ లోవరాజు తదితరులు అభినందించారు.

## జోగుంపేట విద్యార్థినికి ప్రతిభ పురస్కారం

గొలుగొండ: జోగుంపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 10వ తరగతిలో 9.8 మార్కులు సాధించిన లాలం హేమనూకాంబిక రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిభ పురస్కారం అందుకుంది. ఒంగోలులో రెండు రోజులు ఈ పురస్కారాన్ని అధికారులు అందజేశారు. ఆమెకు పురస్కారంతో పాటు రూ.20వేల నగదు, ట్యాబ్, గోల్డ్‌మెడల్ అందజేసినట్లు హెచ్‌ఎం మూర్తి తెలిపారు. హేమనూకాంబికను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన కోరారు.

## అమ్మవారికి

# వెండి శతకోపం వితరణ



భీమునిపట్నం : స్థానిక మెదరవీధిలో వున్న దుర్గాలయం అమ్మవారికి విశ్రాంతి ఉపాధ్యాయులు అవనాపు అప్పలనాయుడు ఆయన కుమారుడు అవనాపు రవికుమార్ దంపతులు దేవా లయము పూజారి పులకండం సూరిబాబుకు అవనాపు సూర్య కాంతం జ్ఞాపకార్ధం వెండి శతకోపం అందజేశారు.

## ఎసిసిఎ పరీక్షలలో

# గీతం విద్యార్థుల ప్రతిభ

సాగర్‌నగర్: గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న బికామ్(ఆనర్స్) అనుబంధ ఎసిసిఎ కోర్సులో ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పరీక్షలలో 15 మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రొఫెషనల్,ఫౌండేషన్ లలో ఉత్తీర్ణత సాధించారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తెలిపారు. దాదాపు 162 దేశాలలో ఎసిసిఎ నిపుణులకు ఉద్యోగాలు లభిస్తాయని, ప్రస్తుతం ఉత్తీర్ణత సాధించిన గీతం మేనేజ్‌మెంట్ విద్యార్థులకు అంతర్జాతీయంగా అవకాశాలు లభించే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రొఫెసర్ పి.షీలా అభి నందించారు.



**శ్రీకాకుళం జిల్లాలో సంభవించిన తిత్లీ తుఫాన్ బాధిత ప్రాంతమగు సోంపేట యొక్క 20 మత్స్యకార మరియు గిరిజన గ్రామాలగు బాపిస్ట్‌పురం, ఎస్ఆర్ఏం కాలనీ, బకుడే, సుంకిడి, ఏం.జి.పురం, విక్రమ్ పురం, రామకృష్ణపురం, గోకరణపురం తదితర గ్రామాలలో తిత్లీ తుఫాన్ బాధితులకు శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సహకారంతో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో సూర్యకళ, రంపచోడవరం వారి ఆధ్వర్యంలో దేవస్థానం ఉపకలెక్టర్ & కార్యనిర్వాహణాధికారిణి యస్‌జె.మాధవి, విశాఖపట్నం పోర్టు ట్రస్టీ టి.సుబ్బరామిరెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి పి.రామారావు పాల్గొన్నారు.**

# గిరిజనుల అక్రమ అరెస్టులు ఆపాలి



కొయ్యూరు: మావోయిస్టుల ఏరివేత సాకుతో పోలీసులు అమాయక గిరిజనుల అక్రమ అరెస్టులను ఆపాలని మండలంలోని యు.చీడిపాలెం, మఠం భీమవరం గిరిజనులు డిమాండ్ చేశారు. మండలంలోని యు. చీడిపాలెం పంచాయతీ పలకజీడి వారపు సంతలో రెండు పంచాయతీల మాజీ సర్పంచ్‌లు వంపూరి చంద్రకళ, పల్లాల బాలారెడ్డి నేతృత్వంలో గిరిజనులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ అనుమానంతో అమాయకులైన గిరిజనులను అరెసులు చేసి వేధించడం సరికాదన్నారు. బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి జిఒ నెంబరు 97ను రద్దు చేయాలన్నారు.ఎర్రమట్టి క్వారీలను నిలుపుదల చేయాలన్నారు. ఏళ్లతరబడి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు సర్వేలు చేసి పట్టాలు మంజూరు చేయాలన్నారు. అలాగే మారుమూల గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించాలని, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిర్లక్ష్యం వీడి గ్రామాలకు తాగునీరు అందించాలని, తెల్లరేషన్ కార్డులను ఆంత్యోదయ కార్డులుగా మార్చాలని, 50 ఏళ్లు నిండిన గిరిజనులకు పింఛన్లు అందించాలని, ప్రతీ పంచాయతీలో ఏఎన్ఎం సబ్ సెంటర్, ఏపిఆర్ స్కూల్ ఏర్పాటు చేయాలన్నారు. వారపు సంతల్లో 104 వైద్య సేవలు కల్పించాలన్నారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలతో మృతి చెందిన గిరిజనులకు నష్టపరిహారం అందించాలని, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండ, పలకజీడి, గొందికోట, పిఎల్.కొత్తూరు, బంగారుబంద, దబ్బలంక, సంగంవలస, నీలవరం, మర్రిపాకలు, మఠం భీమవరం తదితర గ్రామాల గిరిజనలు పాల్గన్నారు.

# రాయితీపై వేప పిండి అందజేత

నాతవరం: రాయితీపై రైతులకు వేప పిండి అందజేస్తామని వ్యవసాయాధికారి చిరంజీవి తెలిపారు. ఈ మేరకు ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానిక వ్యవసాయశాఖ గిడ్డంగిలో 10 టన్నుల వేప పిండి సిద్దంగా ఉందని 50 శాతం రాయితీపై ఇస్తామన్నారు. వేప పిండి కావలసిన రైతులు పట్టాదారు పాసు పుస్తకం ఆధార్ కార్డు జెరాక్స్ కాఫీలు తీసుకువస్తే రాయితీపై ఇస్తామన్నారు.

ముందుగా తమ పేర్లు కార్యాలయంలో నమోదు చేసుకున్న రైతులకు పిండి అందజేస్తామన్నారు.

# ఘనంగా ఉత్తరవాహినిలో సామూహిక వ్రతాలు

నర్సీపట్నం: నర్సీపట్నం ఉత్తరవాహినిలో శనివారం రమాసమేత సత్యనారాయణస్వామి ఆలయంలో ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు పి.భద్రాచలం రామం ఆధ్వర్యంలో దంపతులచే వ్రతాలు నిర్వహించి స్వామివారి ప్రతిమ, ప్రసాదాన్ని అందించారు. ఈ వత్రాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తుల మనోభావాలను గౌరవించాలి



అనకాపల్లి : ఇటీవల కేరళాలో చోటు చేసుకున్న పరిస్థితులు చాలా బాధాకరం గానూ, భయానకంగాను కనపడుతున్నాయి. అయ్యప్ప స్వామి హిందు సంప్రదాయంలో చాలా ప్రసిద్ధి కలిగిన దేవుడు. ఏటా లక్షల సంఖ్యలలో ఆ భగవంతుని దర్శించుటకు మండలకాలం అనగా 41 రోజులు కఠోరమైన దీక్ష కఠినమైన పలు నియమ నిభందనలలతో చేసి శబరిమలకు చేరుకుని భగవంతుని దర్శించుకొని వారి వారిని భగవంతుడు కరుణించాడని సంత ృప్తి పొందుతుంటారు. అటువంటి మహిమాన్విత శబరిమలలో చోటుచేసుకున్న సంఘటనలు చాలా బాధాకరంగ, చాలా అందోళనగా ఉంటుందని భక్తులు, హిందువు అయ్యిన ప్రతి ఒక్కరూ యోచిస్తున్నారు. కొంత మంది పని కట్టుకొని అయ్యప్ప స్వామి పవిత్రతను అడ్డుపెట్టుకొని సెలబ్రిటీలుగా మారిపోవాలని ప్రయత్నంలు చేస్తున్నట్లుగా అక్కడ జరుగుతున్న సంఘటణలు బలంచేకూరుస్తుంది. ఇటువంటి సంఘటనలు వ్యవస్థలో మంచిది కాదు. నిజమైన అయ్యప్పస్వామి భక్తులంటే వారు తప్పకుండ అక్కడ ఆచారాలు గౌరవిస్తారు అంతే గాని అంత మంది మనోభావలను దెబ్బ తీసి హిందూ ప్రజల మనస్సులలో అయ్యప్ప స్వామి ఆలయం అపవిత్రం అయ్యింది అనే టట్లు కచ్చితంగా చెయ్యారు అందుకు ఇష్టపడరు. ఈ మొత్తం వ్యవహారం చూస్తుంటే రాజకీయ ప్రయోజనాలు ఆశించి ఇటువంటి దురాగతాలకు పాలుపడుతున్నట్లుంది. వెంటనే కేరళ ప్రభుత్వం, కేంద్రం కల్పించుకొని, ఇద్దరు కలసి సుప్రీంకోర్టును ఆశ్రయించాలి. అయ్యప్ప భక్తుల మనోభావాలను గౌరవ సుప్రీంకోర్టుకు వినిపించి హిందూ సంప్రదాయాలు సనాతన మైనవని, అవి చాలా పురాతనమైనవని అందులో మన ప్రమేయం హేయం అనే వాదనను సమర్ధవంతంగా వినిపించి భక్తజనం మనో భావాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ కనిశెట్టి సురేష్ బాబు, వేదిక సభ్యులు మళ్ళ చక్రవర్తి, కొవ్వాడ వాసు మరియు సంజయ్ కుమార్ ప్రముఖ హైకోర్టు న్యాయవాది, కె.వి.వెంకటరమణ రిటైర్డ్ లెక్చరర్ పాల్గొన్నారు.

# నవంబర్ 10,11 తేదీలలో భీమిలి ఉత్సవ్

భీమునిపట్నం : భీమిలి ఉత్సవ్ ను వచ్చే నెల 10,11తేదీలలో నిర్వహించనున్నట్లు రాష్ట్ర మానవవనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. భీమిలి లో ఆయన విడిది కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొదట ఈనెల 18,19తేదీలలో భీమిలి ఉత్సవ్ నిర్వహించాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే శ్రీకాకుళం జిల్లాలో తితిలీ తుఫాన్ ప్రభావంతో ఇక్కడ అధికారులు అక్కడ సహాయక చర్యల్లో పాల్గొనడం వలన వాయిదా పడిందని అన్నారు. అయితే ఈసారి విద్యార్థులకు పోటీలు కూడా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభను ప్రోత్సహిద్దాం



విశాఖపట్నం: సమాజంలో ప్రతిభా పాటవాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందని సిఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత మావూరి వెంకటరమణ అన్నారు. ఇటీవలే వేర్వేరు రంరగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన వారికి ప్రోత్సాహకాలు అందజేసి మావూరి అభి నందనలు తెలిపారు. ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించి, ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యాభ్యాసం సాగిస్తున్న టి.లిఖితను మావూరి అభినందించి ల్యాప్‌టాప్ బహుకరించారు. ఐఎఎస్ చదవాలని భావిస్తున్న లిఖిత ఆశయం నెరవేరాలని మావూరి అకాంక్షించారు. బాడీబిల్డింగ్‌లో రాణిస్తూ రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నగ రానికి చెందిన నాగేశ్వరరావును మావూరి అభినం దించి రూ.20వేలు ప్రోత్సాహక బహుమతి అంద జేశారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం వినతి మేరకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణకు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి ఎస్.దుర్గారావులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

విజయభాను

సంపాదకీయం

## మార్పును ఆహ్వానించాలి

పరమోన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పు ఇచ్చిన తరువాత కూడా శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని అడ్డుకోవడం విచారకరం. ఆలయంలోకి మహిళలను అనుమతించాలంటూ సుప్రీంకోర్టు తీర్పు గత సెప్టెంబర్ 28వ తేదీన తీర్పు ఇచ్చిన తరువాత శబరిమల ఆలయం మొదటిసారిగా బుధవారం తెరిచారు. దీంతో మహిళలను అనుమతిస్తారా లేదా అనే విషయమై ఉత్కంఠ నెలకొన్నది. మహిళలు ఆలయంలో ప్రవేశించకుండా అడ్డుకుంటామంటూ కొందరు భక్తులు సిద్ధపడి ఉన్నారు. గురువారం ఉదయం అమెరికా పత్రికకు చెందిన ఒక పాత్రికేయురాలు మరొకరితో కలిసి శబరిమల గుట్ట ఎక్కడానికి ప్రయత్నించారు. మరక్కూటం వరకు ఆమె చేరుకున్నారు. సన్నిధానానికి కొంతదూరంలో ఉన్నారు. ఈలోగా కొందరు రాళ్ళ రువ్వడంతో ఆమె వెనుక్కురావలసి వచ్చింది. శుక్రవారం నాడు కూడా ఇరువురు మహిళలు ఆలయంలోకి వెళ్లడానికి చేసిన ప్రయత్నానికి అడ్డంకులు ఎదురయ్యాయి. కొందరు భక్తులు అడ్డుతగిలినప్పటికీ వారు సన్నిధానం దరిదాపులకు చేరుకోగలిగారు. వీరికి పోలీసులు పూర్తి భద్రత కల్పించినప్పటికీ, ఆలయ పూజారుల అభ్యంతరాల వల్ల వారు వెనక్కుపోవలసి వచ్చిం ది. మహిళలను ఆలయంలోకి అనుమతించినట్టయితే, తాము పూజలు ఆపివేస్తామని, ఆలయాన్ని మూసివేసి తాళంచెవులను దేవస్థానం బోర్డుకు అప్పగిస్తామని ప్రధాన పూజారి హెచ్చరించారు. ఇదే కనుక జరిగితే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. పరిస్థితి మరింత ఉద్రిక్తం గా మారవచ్చు. అందువల్ల మహిళల ప్రవేశం విషయంలో కొంత వెనక్కు తగ్గవలసి వచ్చింది. దీంతో శుక్రవారం నాటికి కూడా మహిళల ప్రవేశం నిలిచిపోయింది. ఆలయంలోకి మహిళలను నిరోధించడం సమానత్వ భావనకు విరుద్ధమనే అభిప్రాయం చాలా కాలంగా వ్యక్తమవుతున్నది. అయితే చాలా కాలం నుంచి ఈ సంప్రదాయం అమలులో ఉన్నందు వల్ల పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే మహిళల నుంచి ఈ డిమాండ్ ముందుకు వచ్చిందో, ఇక దానిని కాదనడం ప్రజాస్వామిక వ్యవస్థలో సాధ్యం కాదు. వాదోపవాదాల తరువాతనే సుప్రీంకోర్టు మహిళలకు ప్రవేశించాలనే స్పష్టమైన తీర్పు ఇచ్చింది. ఆచారాలు, సంప్రదాయా లు ఎప్పుడూ ఒకేలా స్థిరంగా ఉండవు. కాలానుగుణంగా మార్పు తప్పదు. చాలాకాలం నుంచి శబరిమలలో మహిళలను అనుమతించక పోవడం కూడా అటువంటిదే. సహజసిద్ధమైన శారీరక మార్పుల పట్ల భయాందోళనలు, వ్యతిరేక భావనలు ఒకప్పుడు ఉండేవి. ఇప్పు డు శాస్త్రీయ అవగాహన పెరిగింది. సామాజికంగా కూడా స్త్రీ, పురుష వివక్ష అంతరిస్తున్నది. హిందు సంప్రదా యం ప్రకారం చూసినా మహిళలను ఆలయంలో కి ప్రవేశించనీయకూడదనేది ఎక్కడాలేదు. భక్తు లు కూడా మారిన పరిస్థితులను అర్థం చేసుకొని సహకరిస్తే ఉద్రిక్తతలకు తావుండదు. మహిళల సమానత్వ భావన ప్రాతిపదికగా సుప్రీంకోర్టు ఈ తీర్పు ఇచ్చిందే తప్ప, దీనిని మత వ్యవహారాలలో జోక్యంగా భావించకూడదు. కొద్దికాలం కిందటే సుప్రీం కోర్టు మూడు తలాక్‌ల విధానాన్ని తప్పు పట్టింది. దీనిని మహిళలకు న్యాయం అందించాలనే దృక్కోణంతో అర్థం చేసుకున్నామే తప్ప ఒక మత వ్యవహారాలలో జోక్యంగా భావించలేదు. ఆధునిక యుగంలో మనిషి సామాజిక జీవనాన్ని మతాలు నియంత్రించలేవు. మన దేశంలోనే కాదు, పాశ్చాత్య దేశాలలో ఒక దశలో ఇటువంటి మతానికి, లౌకిక వ్యవస్థకు మధ్య ఘర్షణ సాగింది. చివరికి సామాజిక, రాజకీయ వ్యవహారాలను మతంతో ముడిపెట్టకూడదనే భావన బలపడ్డది. లౌకికజీవనంలో మత ప్రాధాన్యం తగ్గిన తరువాత ఆయా సమాజాలు పురోగమించాయి. భారత్ వంటి వర్ధమాన సమాజాలకు ఈ అనుభవాలు ఉపయోగకరమైనవి. శబరిమల ఆలయంలోకి మహిళలను అనుమతించే విషయంలో వివాదమంతా భక్తుల వల్ల రావడం లేదు. రాజకీయపక్షాలు తమ ప్రయోజనాలకు వాడుకోవడం వల్లనే ఈ వివాదం ముదిరింది. కేరళలో వామపక్ష సారథ్యంలోని కూటమి అధికారంలో ఉన్నది. ప్రతిపక్షంలో కాంగ్రెస్ కూటమి ఉన్నది. రెండింటిని పక్కకునెట్టి బలమైన రాజకీయ శక్తిగా ఎదుగాలని బీజేపీ కొంత కాలంగా ప్రయత్నిస్తున్నది. మహిళలు ఆలయ ప్రవేశం చేయకుండా అడ్డుకున్నది భక్తుల రూపంలో వచ్చిన బీజేపీ కార్యకర్తలనే ఆరోపణ ఉన్నది. జాతీయస్థాయిలో లౌకిక వైఖరి తీసుకొని బీజేపీని ఎదుర్కొనే కాంగ్రెస్ కూడా ఈ విషయంలో వామపక్ష ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికే ప్రయత్నిస్తున్నది. కోట్లాది భక్తుల విశ్వాసాలను పరిరక్షిస్తారా లేక కొద్దిమంది మహిళల అజెండాను అమలు చేస్తారా అనేది ప్రభుత్వం నిర్ణయించుకోవాలని కాంగ్రెస్ నాయకులు రమేశ్ చెన్నితాల వ్యాఖ్యానించడం గమనార్హం.

## పోలింగ్ బూత్‌ల మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేయాలి

: కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్



విజయనగరం: పోలింగ్ బూత్ లకు సంబంధించిన మర మ్మత్తులు నవంబర్ 15వతేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. తన ఛాంబర్‌లో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఉన్నవాటికి మర మ్మత్తులు కార్యక్రమాలపై నిర్వ హించిన సమీక్షలో ఆయన పాల్గొ న్నారు. కొన్ని నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల మరమ్మత్తులు జరుగు తున్నాయని, వాటిని వేగ వంతంగా పూర్తి చేయాలని సూచించారు. వీటికవసరమైన నిధులను మంజూరు చేయడం జరుగుతుందని, పనులు నవంబర్ 15వతేదీలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటరావు, సిపిఓ విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పురోహితునికి సన్మానం



భీమునిపట్నం : స్థానిక చిన్నబజార్ లో దుర్గఆశ్రమంలో అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు గణంగా నిర్వహించారు.అమ్మవారికి ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించడానికి భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం షిర్డిసాయిబాబా పురోహితులు అంపోలు.శేషగిరి శర్మ సుమారు ఇరవై ఐదు సంవత్సరాల నుండి అమ్మవారికి పూజలు నిర్వహించి నందున ఆలయధర్మకర్త కోనాడ.

సరోజిని మరియు భీమిలి ఆయప్ప దేవాలయం వ్యవస్థాప ులు బి.బాల సుబ్రమణ్యంలు గణంగా సన్మా నించారు.

ఈ కార్య క్రమం లో వాసుపల్లి కొండ బాబు,కె.రాజశేఖర్ అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు డప్పులు, గజ్జెలు పంపిణీ



విజయనగరం : జిల్లాలోని డప్పు కళాకారులకు డప్పులు, గజ్జెలు, దుస్తులను జిల్లా కలెక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ పంపిణీ చేసారు. డప్పు కళాకారులతో నిర్వ హించిన సమావేశంలో కలెక్టర్ పాల్గని డప్పు, మువ్వల గజ్జెలు, పంచె, షర్టు తువ్వాలను మొత్తం 2350రూపాయల విలువగలవాటిని పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సింహగిరికి పోటెత్తినజనం

- కిక్కిరిసిన అన్ని క్యూలైన్లు
- సుమారు 50 వేల మంది రాక
- భక్తులకు లఘు దర్శనం



సింహాచలం : శ్రీసింహాద్రి అప్పన్న స్వామి వారి భక్తులు భారీగా రాకతో సింహగిరులు భక్త జనసందోహంతో కిక్కిరిసింది దసరా సెలవులు ముగుస్తుండడం నిన్నదసరా విజయవాడ దుర్గమ్మనుధర్శించుకొని వచ్చిన భవాని భక్తులు స్వామి వారికీ ప్రధానంగా శ్రీకాకుళం ఒడిస్సా భక్తులు తిత్లీ తుఫాను తో గతవారం రాలేని భక్తులు ఈ వారం దర్శనానికి రావడం శనివారం కావడంతో మొత్తంమీద భారీగా భక్తులు అప్పన్న దర్శనానికి పోటెత్తారు ఈ దెబ్బకు అన్ని క్యూలైన్లు నిండి పోవడంతో వీరిని అదుపుచేయలేక సిబ్బంది చేతులెత్తెయ్యడంతో రాజభోగం అనంతరం భక్తులకు నీలాద్రి గుమ్మం నుండి లఘుదర్శనం ఏర్పాటు చేయడంతో భక్తులను అదుపుచేయగలిగారు అధికారుల వివరాల ప్రకారం సుమారు 50 వేల మంది దర్శనం చేసుకున్నట్టు తెలుస్తుంది

## శ్రీక్షేత్రమ్‌లో ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మహాలక్ష్మికి ఊంజల్‌సేవ గావించారు. దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహచార్యులు, చామర్తి రమేష్ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా గజలక్ష్మీ అమ్మవారికి పంచా మృతాభికేషాలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, ప్రకాష్, నీరజ తదితరులు పాల్గొన్నారు.

సమయం

## 'కే.జి.హెచ్'

లాలి - లాలి - లాలి - లాలిజోలాలి
లోలి - లోలి - లోలి - లోజోలోలి
జోలపాట పాడేరు
డాక్టర్లే - దేవుళ్ళుగా!
నర్సులే - దేవతలుగా!
సపర్యాయాలు చేసేరు
ప్రపదగణములెల్లగా!
అది రోగాలయం కాదు
అది రోగుల దేవాలయమే!
కన్పించే దేవుళ్లు
మాట్లాడే దేవుళ్లు
మానవసేవే పరమార్థమన్న
మానసౌభ్రాతృత్వమున్న
నిజరూపమున్న - మానవదేవుళ్లు
కన్పిస్తున్నారు - అక్కడ
అక్కడ విడ్చి ఇంటికి రాబుద్ధి వేయదు
ఏ రోగికైనా ...॥లాలి॥
బాగు చేసి - బోదపర్చి ఇంటికి
పంపిస్తుంటారు - ఆ, దేవుళ్లైన డాక్టర్లు
బ్రతుకు కంటే గొప్పదా!... చావు
కాదే!... కొన్ని సంు॥రాలు ఆకలిని - రోగాలను
ఎదుర్కొని బ్రతకాలి
ఈ నరక యాతన కన్నా!
చావే మేలు అనుకుంటాడు
ఏ రోగియైనా!
కన్నీటితో ముగిసిపోతుంది ఓ క్షణంలో
నీ శకం
నీవు చావాలన్నా!... నీ వెనుక వాళ్లు
చావనివ్వరు - ఓ క్షణములో
బ్రతకాలని ఆ, దేవుళ్లలను - దేవతలను
మ్రొక్కుకుంటారు - వాళ్ల స్వార్థానికై ॥లాలి॥
నీ కర్మఫలాలు ఎంతవరకో!
అంతవరకూ - అనుభవించాలిగా! ఇక్కడని
బాగు చేస్తూ - బోధపరుస్తూ;
నీ చావుకు అడ్డు తగులుతుంటారు ఆ దేవుళ్లు - ఆ, దేవతలు
లేకుంటే పై లోకం పోతావు
గేటు లోపల ఉన్నంతవరకే
నిషేధాజ్ఞలకు లోబడి ఉంటావు
గేటు బైటకొస్తే నిషాలకు బానిసవౌతావు
మన దేశములో - ఈ దుస్థతి మారేదెన్నడో! ...॥లాలి॥


... కవిత రచన
యల్.సిద్ధు
సెల్ నెం : 7702977293

## పంచాంగం

| మాసం : ఆశ్వయుజ; తిథి : ద్వాదశి రా.7.45; పూర్వాభాద్ర పూర్తి; మ.వ.12.05ల 1.49. | ఆదివారం 21-10-2018 |
|---|---|

a **మేషం** : భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. b **వృషభం** : దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. d **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. e **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. f **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు.. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాట పడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. g **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. h **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థి స్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. i **ధనుస్సు** : ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. j **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురు కుగా పాల్గొం టారు. k **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. L **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంప తులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది.

## పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవిం చాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కధల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కధలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుం ది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుం డేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ఆర్యవైశ్య వివాహ
పరిచయ వేదిక
రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆర్యవైశ్య కులస్థుల వివాహ పరిచయ వేదికలో పాలు పంచుకునే వారు సంప్రదించండి
అక్టోబరు 28, ఆదివారం



రిజిస్ట్రేషన్లకు చివరి తేది : 25-10-18
ఉమియా భవన్ కళ్యాణ మండపం
సుబ్రహ్మణ్యస్వామి గుడి ఎదురుగా
ఎన్.ఏ.డి జంక్షన్, విశాఖపట్నం
98491 03826
80741 93882
Email : vasavivivahaparichayavedika@gmail.com

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

# మానవత్వాన్ని చాటుకున్న సీతారం

అనకాపల్లి : తుమ్మపాల గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు ఎన్టీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం పట్ల జనసేన నియోజకవర్గ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు కొణతాల సీతారాం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితమే సదరు వ్యక్తి జనసేన కార్యాలయంలో సీతారాంను కలిసి సాయం కోరగా ఆయన తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకున్నారు. డయాలసిస్ ఖర్చుతో పాటు నిత్యావసర వస్తువులు కూడా సమకూరుస్తూ వచ్చారు. కిడ్నీ దాతలు ఉంటే ఎంత ఖర్చు అయినా ఆపరేషన్ చేయించేందుకు ముందుకు వచ్చారు. కానీ అవయవ దాతలు లేనందున వ్యాది తీవ్రమై బాధితుడు మ ృతి చెందాడు. ఈ తరుణంలో సీతారాం అతని చివర క్షణాల్లో కూడా అండగా ఉన్నారు. శనివారం ఉదయం కూడా సీతారాం అనుయాయులు దగ్గరుండి మ ృతదేహాన్ని అతని స్వగ్రామం అయిన యలమంచిలికి తరలించారు. ఇకపై కూడా బాధిత కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని సీతారాం హామీ ఇచ్చారు.

# అభివృద్ధే లక్ష్యం : చినరాజప్ప

పెద్దాపురం: నియోజక ప్రజల అభివృద్ధి - సంక్షేమమే ప్రధాన లక్ష్యమని ఉపముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు. శుక్రవారం పెద్దాపురం పట్టణంలో రూ.17లక్షలతో నిర్మించిన తాపీ వర్కర్స్ యూనియన్, కమ్యూనిటీ భవన ప్రారంభం, 10 లక్షలతో నిర్మించ తలపెట్టిన హనుమాన్ వ్యాయామ కళాశాల శంకుస్థాపన, మెప్మా స్వయం సహాయక టైలరింగ్ యూనిట్ ప్రారంభోత్సవంలో చినరాజప్ప ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.

నియోజక అభివృద్ధి లక్ష్యంగా గత 41/2 సంవత్సరాల నుండి అనేక అభివృద్ధి సంక్షేమ పనులు చేపట్టి అమలు చేయడం జరుగుచున్నదని అన్నారు. ప్రాంతాలకు, రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అందరి క్షేమం కోరి నేను చేసిన పనులు మీ కళ్ళ ముందు ఉన్నాయని అన్నారు. మీ అభిమానం, సహకారం, మద్దతుతోనే నేను ఈ పనులు చేయగలిగానని, ఇదే సహకారం రాబోవు రోజులులో కూడా మీరు అందించి, ఆశీర్వదిస్తే నియోజకవర్గానికి మరింత అభివృద్ధి పనులు చేపట్టి మీకు అందించగలనని చినరాజప్ప అన్నారు.

మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు మాట్లాడుతూ గత 4 సం॥లో నియోజకవర్గంలో 600కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయడం జరుగుచున్నదని అన్నారు.

ఈ కమ్యూనిటీ భవనానికి లలితా ఇండస్ట్రీస్ ధన సహాయం చేసిన డైరక్టర్ మట్టే శ్రీనును మంత్రి, కార్మికులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, బంగారు బాబు, ఆత్మా ఛైర్మన్ కలకపల్లి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ శేషాద్రి, తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పెంటకోట సత్తిబాబు, సెక్రటరీ సన్నిడి సత్తిబాబు, కార్యవర్గ సభ్యులు, తాపీ వర్కర్లు, డియస్పి సిహెచ్.రామారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనసేన నాయకులు ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ



భీమునిపట్నం : దసరా పండగ పురస్కరించుకుని భీమిలి నియోజకవర్గం,చేపలుప్పాడ గ్రామంలో ఉన్న ఆటో యూనియన్ సభ్యులు వంద మందికి ఆటో డ్రైవర్ లకు యూనిఫామ్స్ జనసేన నాయకులు అలీవర్ రాయ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గ ప్రజలకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఉప్పాడ ప్రాంతంలో గొప్ప ప్రజాధారణ పొందడం శుభసూచకం అని అన్నారు. ఆటో యూనియన్ అధ్యక్షులు మైలపల్లి పైడిరాజు మాట్లాడుతూ జనసేన పార్టీకి మా మద్దతు తప్పనిసరిగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సెక్రటరీ ఉమ్మడి రాము, జనసైన నాయకులు అనీల్, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భీముని పట్టణము భీమిలి మండలం తాటితూరు కల్లాలులో శనివారం దుర్గాదేవి నవరాత్రులు ను పురస్కరించుకొని సుమారు ఐదువేలమందికి అన్నసమారాధన క్రేజీబాయిస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అన్నసమారాధన ప్రారంభించిన టీడీపీ అధ్యక్షులు

భీమునిపట్నం : దుర్గా నవరాత్రులు సందర్భంగా స్థానిక జంక్షన్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా భవాని ఆటో సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన కార్యక్రమం స్థానిక టీడీపీ అధ్యక్షులు కొప్పలరమేష్ ప్రారంభించారు. ఈ అన్నసమారాధన లో సుమారు ఆరువేలమందికి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోచిప్పాడ వెంకటేష్, ఆటోసంఘం అధ్యక్షులు చిల్ల ఎర్రయ్య రెడ్డి, చిల్ల శివా రెడ్డి, కార్యదర్శి సూరిబాబు,కొప్పలకృష్ణ, తమ్మిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రన్న పెళ్లి కానుకకు
# దరఖాస్తుల స్వీకరణ

రోలుగుంటః మండలంలో అర్హులైన వారు చంద్రన్న పెళ్లి కానుక పథకానికి దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఏపిఎం లక్ష్మి తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 20 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ లోపు వివాహం జరిగి ఇంత వరకు నమోదు చేసుకోని వారు ఈ నెలాఖరులోగా నమోదు చేసుకోవాలని చెప్పారు. వధువు ఏ మండలం అయితే ఆ మండల వెలుగు కార్యాలయంలో దరఖాస్తు అందజేయాలని సూచించారు. అలాగే ఈ నెల 1వ తేదీ నుంచి పెళ్లి చేసుకునే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. వివాహానికి కనీసం 15 రోజులు ముందు దరఖాస్తు చేసుకోవాలన్న నిబంధనను పది రోజులకు తగ్గించారని చెప్పారు.

## కవి సమ్మేళానికి
# ఇద్దరికి ఆహ్వానం

రావికమతంః ఉభయ గోదావరి జిల్లాల రచయితల సంఘం ఆధ్వర్యంలో కందుకూరి వీరేశశతాధికవర్ధంతి సందర్భంగా ఈ నెల 28వ తేదీన రాజమండ్రిలో జరిగే తెలుగు జాతీయ శతాధిక కవి సమ్మేళానికి టి.అర్జాపురం గ్రామానికి చెందిన సీఆర్పీ గుంటూరు రామారావు, లక్ష్మణశర్మకు ఆహ్వానం లభించింది. కందుకూరి జీవితం సంఘసేవకు అంకితం అన్న కవితను రామారావు, లక్ష్మణశర్మ గోదావరి రచయితల సంఘానికి పంపించడంతో వారిని సంయుక్తంగా సమ్మేళానికి ఆహ్వానం అందింది.

## మండ వరప్రసాదరావు అవయవదానం ఆదర్శం కావాలి

విశాఖపట్నం : తనువు చాలించినా కూడా దానం చేయడంలో ఆదర్శంగా నిలవాలన్న ఆయన సంకల్పాన్ని వారి కుటుంబ సభ్యులు నిలబెట్టారు. తన భర్త చనిపోయిన దుఖం వున్నప్పటికి ఆయనకున్న గొప్ప గుణాన్ని చాటి చెప్పాలని తన భర్త అవయవాలను దానం చేయడం విశేషం. ఈ సందర్భంగా కేర్ ఆసుపత్రిలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన భార్య అన్నపూర్ణ వివరాలు వెల్లడించారు. తన భర్త గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డీన్ డా.మండ వరప్రసాదరావు అనారోగ్యంతో చనిపోయారని తన అవయాలను దానం చేయాలనే ఆయన తపనను నిలబెట్టాలని మేము ఈ నిర్ణయం తీసుకున్నామని ఆమె వెల్లడించారు.


# పోటీ పరీక్షల శిక్షణాలయం శ్రీ గౌరీ గ్రంథాలయం

## ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరక్టర్ రొంగలి శివప్రసాద్



గ్రంథాలయాన్ని సందర్శించిన రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి.రమణమూర్తి

అనకాపల్లి : పోటీ పరీక్షల శిక్షణాలయంగా తీర్చిదిద్దబడుతున్న శ్రీ గౌరీ గ్రంథాలయానికి అన్ని వర్గాలు చేయూతనివ్వాలని ఆంధ్రద్రేశ్ ఫుడ్ కమిషన్ డిప్యూటీ డైరక్టర్ రొంగలి శివప్రసాద్ (విజయవాడ) పిలుపునిచ్చారు. శ్రీ గౌరీగ్రంథాలయం కొణతాల సుబ్రహ్మణ్యం హాలు ఆధునీకీకరణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు కనుమరుగవుతున్న తరుణంలో 75 ఏళ్లుగా గ్రామీణ జిల్లా నిరుద్యోగులకు, పాఠకులుకు మార్గదర్శిగా శ్రీ గౌరీ గ్రంథాలయం నిర్విరామంగా సేవలందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించు పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చే విధంగా శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని రూపొందించడం, అందుకు సామాజికవేత్తలు ఆర్థికంగా, హార్థికంగా చేయూతనివ్వడం హర్షనీయమన్నారు. గ్రంథాయంలో చదువుకుని ఉద్యోగాలు సంపాదించుకున్న వారంతాగ్రంథాలయం అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు వయోపరిమితికి తగిన విధంగా మానసిక, సామాజిక వికాస అంశాలు, నైతిక విలువలు, స్వయంనియంత్రణా సామర్థ్యాలు, ఆంగ్ల భాషా నైపుణ్యాలు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లీడర్ దినపత్రిక ఎడిటర్, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి.రమణమూర్తి మాట్లాడుతూ యువతలో నైరాశ్యం పారద్రోలేందుకు వృత్తి నైపుణ్యత, జీవితంలో స్థిరపడేందుకు దోహదపడు విజ్ఞాన, విద్య అంశాలపై గ్రంథాలయం




తరుచూ సదస్సులు నిర్వహిం చాలన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులు పునశ్చరణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వ్యక్తిగత ఆసక్తికి పెద్ద పీట వేస్తూనే పరిశోధన, పరిశ్రమలు, సమాచార సాంకేతిక విజ్ఞానం వంటి కీలక రంగాలను విద్యార్థులు ఎంపిక చేసుకోవాలని ఆయన సూచించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక రంగ వనరులు పారిశ్రామికాభివృద్ధి, మానవవనరుల అవసరం, నైపుణ్యాల పట్ల స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షుడు మళ్ల సత్యనారాయణ, కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, జడ్‌ఆర్‌యుసీసీ సభ్యుడు గుత్తా ప్రభాకరచౌదరి, శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం అధ్యక్షుడు కర్రి సన్యాశి నాయుడు, సినీ నిర్మాత బొడ్డేడ శివాజీ, కన్వీనర్లు కాండ్రేగుల జగ్గారావు, మళ్ల బాపు నాయుడు, చీడికాడ మండల తహశీల్దార్ వై.శ్రీరామమూర్తి, సోదర సంక్షేమ సమితి వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు, గ్రంథాలయ సహాయ కార్యదర్శి కర్రి గంగాధర్, సభ్యులు బొడ్డేడ జగ్గఅప్పారావు, కాండ్రేగుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌వాల్ నిర్మాణానికి చర్యలు

## మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ



విజయనగరం : ముసిడిపల్లి నీటిపదకం వద్ద నీరు నిల్వ ఉండే విధంగా చెక్‌వాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ తెలియజేశారు. శుక్రవారం ముసిడిపల్లి నీటిపథకం పంపింగ్ వ్యవస్థను పరిశీలించారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరు మత్స్యరాజు, ఎస్‌విఎస్ ముకాంభిక కనస్ట్రక్షన్స్ ప్రతినిధులతో కలసి ముసిడిపల్లి నీటిపదకం వద్ద చెక్‌వాల్ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటిపూడి రిజర్వాయర్ నుండి వచ్చే మిగులు జలాలను స్టోర్ చేయుటకు చెక్‌వాల్‌ను పటిష్టంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నెల రోజుల్లో పనులు జరిగే విధంగా చర్యలు తీసు కోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించామన్నారు. చెక్‌వాల్ నిర్మాణం పూర్తయితే నీరు నిల్వఉండి బావులు రీఛార్జ్ అవుతాయన్నారు. పంపింగ్‌కు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తవన్నారు. ప్రస్తుతం పట్ట ణంలో కొళాయిలు ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని, అవసరమైనచోట ట్యాంకర్లను పంపిస్తు న్నామన్నారు. పండగ సందర్భంగా ప్రజలకు పుష్కలంగా నీటిని అందజేస్తామన్నారు. ప్రజలు ఆందోళన చెందవల్సిన అవసరం లేదన్నారు.



జిల్లా సంయుక్త కలెక్టర్ మరియు కాంపిటేంట్ అథారిటి
అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయము, విశాఖపట్నం
ఎస్.ఎల్.నెం.111/2017/ సీ.స.3/తేది: 17/10/2018

పత్రికా ప్రకటన

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ మన్యం విజయ్‌కుమార్, తండ్రి : అప్పారావు గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము |
| --- | --- | --- |
| మాధవధార | 2/1బి | 1788 చ.మీటర్లు |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములులోగా శ్రీ జాయింట్‌కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

సం/- జి. సృజన
జిల్లా సంయుక్త కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటి
అర్బన్ ల్యాండ్ సీలింగ్ కార్యాలయము,
విశాఖపట్నం.

# యువతకు 5 కి॥మీ॥ల పరుగు

## విజేతలకు నగదు బహుమతులు

- విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు
- విజయనగరం, బబ్బిలి పార్వతీపురం సబ్ డివిజన్లలో వేరు వేరుగా పోటీలు

విజయనగరం: జిల్లాలో పోలీసు అమరవీరుల దినోత్సవం అక్టోబరు 21ను పురస్కరించుకొని విజయనగరం,బబ్బిలి మరియు పార్వతీపురం సబ్ డివిజనులలో యువతకు 5 కి॥మీ॥ల పరుగును నిర్వహిస్తున్నట్లుగా అదనపు ఎస్పీ ఎం. నర్సింహారావు తే. 19-10-2018 ది, శుక్రవారం తెలిపారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వ్యాస రచన, వక్తృత్వ పోటీలను, రక్తదాన శిబిరాల్ని నిర్వహించినట్లు, ఓపెన్ హౌస్‌లు నిర్వహించి వివిధ పాఠశాలల విద్యార్థులు, ప్రజలకు పోలీసులు నిర్వహించే విధులు పట్ల, ఉపయోగించే ఆయుధాలు పట్ల, చేసే సేవా కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించామన్నారు. అదే విధంగా విజయనగరం, బొబ్బిలి మరియు పార్వతీపురం సబ్ డివిజను పరిధిలో ఈ నెల 21న ఉదయం 05-30 గం॥లకు 5 కి॥మీ॥ల పరుగు పందాలును యువతకు నిర్వహించి ప్రథమ బహుమతిగా రూ॥ 5000/-, ద్వితియ బహుమతిగా రూ॥ 2500/-, తృతియ బహుమతిగా రూ॥ 1500 విజేతలుగా నిలిచిన వారికి వేరు వేరుగా ఇస్తామన్నారు.

ఈపోటీలలో పాల్గనేందుకు ఆసక్తి కలిగిన యువకులు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. విజయ నగరం సబ్ డివిజను పరిధిలో జరగబోవు 5 కి॥మీ॥ల పరుగులో పాల్గొనదలిచిన యువకులు ఆర్ఐ, ఎస్టీఎఫ్ ఫోను నంబరుకు 9121109487కు, బబ్బిలి సబ్ డివిజను పరిధిలో జగరబోవు 5 కి॥మీ॥ల పరుగులో పాల్గనదలిచిన వారుబబ్బిలి సిఐ 9121109422కు, పార్వతీపురం సబ్ డివిజను పరిధిలో జరగబోవు 5 కి॥మీ॥ల పరుగులో పాల్గొనే వారు పార్వతీపురం సిఐ 9121109434కు ఫోను చేసి తమ పేర్లను తే. 20-10-2018 ది సాయంత్రం లోగా నమోదు చేసుకోవాలన్నారు. ముందుగా నమోదు చేసుకున్న యువకులకు తే. 21-10-2018 దిన ఉదయం 5.30 గం॥లకు 5 కి॥మీ॥ల పరుగును నిర్వహిస్తామని, విజేతలుగా నిలిచిన మొదటి ముగ్గురికి వేరు వేరుగా రూ॥5000/-, రూ॥ 2,500/-లు మరియు రూ॥ 1500/- ల నగదును అమర వీరుల సంస్మరణ దినోత్సవంలో అందజేస్తామన్నారు. అదే రోజున జిల్లా పోలీసు కార్యాలయం నుండి ఎస్పీ బంగ్లా కూడలి వరకు "శాంతి ర్యాలీ"నినిర్వహించి, పోలీసు అమర వీరులత్యాగాలను గుర్తు చేస్తూ, ఘనంగా నివాళులు అర్పించనున్నట్లుగా జిల్లా అదనపు ఎస్పీఎం. నర్సింహారావు తెలిపారు.

## వారం రోజులలోగా
# మున్సిపాలిటీ పన్నులు వసూలుచేయాలి
## - మంత్రి మల్లాడి

యానాం: సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టకుండా మున్సిపాలిటీ పన్ను బకాయిలు వారం రోజులులోగా వసూలు చేయాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అధికారులను ఆదేశాంచారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగులతో పుదుచ్చేరి ఎలెఎడి డైరెక్టర్ మలర్ ఖన్నన్ అధ్యక్షతన మున్సిపాలిటీ ఆర్థిక ఇబ్బందులపై సమావేశం నిర్వహించి చర్చించారు. మున్సిపల్ బకాయిలు కోట్లులో వసూలుకాకుండా ఉండటంపై అధికారుల తీరును తప్పుపట్టారు. ఆయా వార్డులలో బిల్లు కలెక్టర్లు బకాయిలు వసూలుచేయకుండా జాప్యంచేయడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. వసూలు ఆయిన రెవెన్యూ బిల్లు కలెక్టర్లు వాడుకుంటున్నారని అదిఎంతమాత్రం క్షమించరానిదని ఇటువంటి ఘటనలు పునరావృతం అయితే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు. పుదుచ్చేరి, కార్యకల్ ప్రాంతాలు అగ్రస్థానంలో ఉండగా తరువాత స్థానంలో మాహే ఉందని యానాం ప్రాంతం పన్నుల వసూలలో బాగా వెనుకబడి ఉందన్నారు. మున్సిపాలిటీలో పనిచేసే ఉద్యోగులు 7వ వేతనం ఇవ్వాలని కోరడం ఎంతవరకు సబబు అన్నారు. మున్సిపాలిటీలకి వచ్చే ఆదాయం వారి జీతాలకే సరిపోవడం లేదన్నారు. ఉద్యోగుల జీతాలకొరకు గతంలో రూ. కోటి విడుదలచేయించామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉండటం వలన నిధుల విడుదల జరిగే పరిస్థితి కనపించడంలేదన్నారు. విధులకు సక్రమంగా హాజరై రెవెన్యూ బకాయిలు 15 రోజులలోగా పూర్తి చేయాలన్నారు. వసూలు చేయనివారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. కేబుల్ టివిల నుండి రావలసిన పన్ను బకాయిలు వెంటనే వసూలుచేయాలని ఎవరైతే చెల్లించడంలేదో వారిపై చట్ట పరంగా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే నోటీసులు జారీచేసి ప్రసారాలు నిలిపివేయాలన్నారు. వ్యాపారుల నుండి ట్రెడ్ లైసెన్స్ పన్నులు తక్షణం వసూలు చేయాలన్నారు. పన్నులు వసూలుచేయకపోతే పదోన్నతులు కూడా ఇవ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీసరోజ, ఉద్యోగులు, తదితరుల పాల్గొన్నారు.

# అగ్నికి ఆహుతైన పూరిళ్ళు



రావులపాలెం : జాతీయ రహదారి వద్ద అగ్ని ప్రమాదం సంభవించి మూడు పూరిళ్ళు దగ్ధమైన సంఘటన ఈతకోటలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి ఈతకోట జాతీయ రహదారి కొత్తసెంటరులో గోరింకల డ్రైనుకు ఆనుకొని ఉన్న కాలువ గట్టుపై బండారు సూర్యకాంతం, జనిపిరెడ్డి ఆకులమ్మ, ఆకుల సత్యనారాయణ, మామిడిపల్లి అనంతలక్ష్మి లకు చెందిన తాటాకిల్లు అగ్ని ప్రమాదంలో కాలిబూడిదయ్యాయి. దేవి నవరత్రి ఉత్సవాలు సందర్భముగా అమ్మవారి ఊరేగింపులో భాగంగా బాణాసంచా కాలుస్తుండగా తారాజువ్వ పూరింటిపై పడడంతో మంటలు రాజుకున్నాయని, దీంతో కొత్తపేట అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించగా అగ్నిమాపక యంత్రం రావడం ఆలస్యంతో మంటల్లో మూడు పూరిళ్ళు కాలిబూడి దయ్యాయి. అగ్నిప్రమాదానికి సంబందించిన ఇండ్లలో రెండు గ్యాస్ సిలెండర్లు ఫైరైయ్యాయని, ఇండ్లలో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాలు దక్కాయని, నగదు, నగలు, ఒక మోటారు బైక్ మంటల్లో పూర్తిగా బూడిదయ్యాయని, జరిగిన ఈ ప్రమాదంలో ఆశ్రయం కోల్పోయి కట్టుబట్టలతో రోడ్డుపై నిలబడ్డామని బాదితులు కన్నీరుమున్నీరయ్యారు. తమను ఆదోకోవాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హుటా హుటీన సంఘటనా స్థలానికి చేరుకొని అగ్రిప్ర మాదం జరిగిన వివరాలను అడిగి తెలుసు కున్నారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాదితులకు అండగా ఉంటామని, ప్రభుత్వం ద్వారా వచ్చే రాయితీలను త్వరిత గతిన అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులకు సమాచారం ఇవ్వడంతో ఆయన ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి కర్రి నాగిరెడ్డి, ఎమ్‌పిపి కోట చెల్లయ్య, జెడ్‌పిటిసి సాకా ప్రసన్నకుమార్, వత్సవాయి కృష్ణంరాజులు చేరుకొని ప్రమాద బాదితులకు బియ్యం, నగదు, వంట సామాగ్రి అందించారు.

## సత్యదేవున్ని దర్శించిన రాష్ట్ర హోంమంత్రి చినరాజప్ప

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని రాష్ట్ర హోంమంత్రి నిమ్మకాయల.చినరాజప్ప శ్రీ స్వామివార్ని దర్శించారు. ఆయనకు ఆలయ మర్యాదతో ఈవో ఎమ్.జితేంద్ర,చైర్మెన్ ఐవి రోహిత్, పిఆర్వో తులా.రాముడు ఘన స్వాగతం పలికారు.దర్శనానంతరం వేదపండితులు వేదాశీస్సులు అందజేశారు.అనంతరం ఈవో శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు పర్వత.రాజబాబు,కొత్త.కొండబాబు,మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవునికి వెండి నామం బహుకరణ



అన్నవరం:తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్కి కాంద్రేగుల. మురళీకృష్ణ అనే భక్తుడు సుమారు రూ.18,000/- విలువ చేసే వెండి నామంను బహుకరించారు. దీనిని భక్తుడు చైర్మెన్ ఐవి రోహిత్, ఏఈవో ప్రసాద్, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్‌కు అందజేశారు.

## పాలిథిన్ వాడకాన్ని నిషేధించండి

పెద్దాపురం: పట్టణంలో పాలిథిన్ వాడకాన్ని నిషేదించాలని స్థానిక మహారాణీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యస్త్రంలో ర్యాలీ నిర్వహించారు. యూనిట్ విద్యార్థులు ఇంటింటికి తిరిగి పాలిథిన్ వాడకం వలన వచ్చే అనర్థాలను వివరించి, ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు తాతాజీ సాయిశివ, విద్యార్థులు, ఏసుబాబు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జండా ఆవిష్కరణ

పెద్దాపురం: పారదర్శకమైన పాలన జనసేన పార్టీ వల్లనే సాధ్యమని పెద్దాపురం నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ జనసేన నాయకుడు పంతం గాంధీ మోహన్ అన్నారు. మండల పరిదిలోగల దివిలి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జనసేన పార్టీ జండా ఆవిష్కరించారు. పవన్‌కల్యాణ ఆదర్శాలు, ఆశయాలకు అకర్షితుడునైన నేను జనసేనలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్రి వీరరాఘవులు, వి. రాంబాబు, రమణ సత్తిబాబు తదితరులు పాలొన్నారు.

## అందరికీ అందుబాటులో అరకు కాఫీ



విశాఖపట్నం: గిరిజన ప్రాంతంలో లభించే కాఫీ గింజలతో తయారయ్యే కాఫీని నగరవాసులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు ఎంవిపీ కాలనీలో ఏర్పాటుచేసిన జీసీసీ అవుట్‌లెట్ కేంద్రాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు ప్రారంభించారు. అరకు కాఫీ గింజలతో లైవ్‌కాఫీ తయారుచేసి కస్టమర్లకు అందిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు సందీప్ కుమార్ తెలిపారు. అవుట్‌లెట్ నందు జీసీసీ ఉత్పత్తులు కాఫీగింజలు, కాఫీపౌడర్, షరబత్తులు, వివిధ ఉత్పత్తులు అందరికీ అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులు నగర నడిబొడ్డున అందరికీ అందుబాటులో రావడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ గిరిజన ఉత్పత్తులు వాడడం వల్ల అందరూ ఆరోగ్యంగా జీవించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో సతీష్, కిరణ్, చిన్న, ప్రదీప్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# శివసదన్ కాటేజీ నిర్మాణానికి భూమి పూజ చేసిన హోంమంత్రి చినరాజప్ప



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం సత్యగిరిపై శివసదన్ భవనం నిర్మాణానికి శనివారము రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల. చినరాజప్ప ఉదయం 8 గం.లకు భుమి పూజ చేసారు. ఈ పూజా కార్యక్రమంలో పంచామృతాలు, నవ ధాన్యాలతో వేద పండితుల మంత్రోచ్ఛారణము, మంగళ వాయిద్యాలు, భాజా భజంత్రీల నడుమ అత్యంత వైభవంగా శంకుస్థాపన జరిగింది. అయితే ఈ శివసదన్ నిర్మాణానికి దేవస్థానం నుంచి ఏవిధమైన నిధులు విడుదల చేయకుండా కేవలం భక్తులు సమర్పించే విరాళాలు, కానుకలతోనే ఈ భవదాన్ని నిర్మించేందుకు దేవస్థానం ఉద్యోగులు, పాలక యంత్రాంగం నిర్ణయించాయి. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల. సుబ్బారావు, దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర, చైర్మెన్ ఐవి.రోహిత్, ఏసీ ఈరంకి.జగన్నాధరావు, పాలకమండలి సభ్యులు పర్వత.రాజబాబు, అవసరాల.వీర్రాజు, కొత్త.కొండబాబు, సింగిలి దేవి.సత్తిరాజు, యడ్ల.బేతాళుడు (రాజా), యనమల. రాజేష్, తుని మార్కెట్ కమిటీ చైర్మెన్ యనమల. కృష్ణుడు, దేవస్థానం పిఆర్వో తులా.రాముడు, సూపరింటెండెంట్ బలువు. సత్య శ్రీనివాస్, పోల్నాటి.లక్ష్మీనారాయణ, దేవస్థానం అధికారులు, సిబ్బంది, పురోహితులు, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోలీసు అమరవీరుల దినోత్సవం



రావులపాలెం: పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రావులపాలెంలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో గన్నవరంకు చెందిన సహృదయ ఫౌండేషన్ సౌజన్యంతో స్థానిక శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణమండపంలో పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ బొక్కా పెద్దిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భముగా సిఐ మాట్లాడుతూ పోలీసులు రాత్రనక, పగలనక ప్రజలకు రక్షణ కవచంగా ఉంటారని, విధి నిర్వహణలో అమరులైన పోలీస్ వీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. ఈ సందర్భముగా అమరుల పేరుతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ రక్తదాన శిబిరంలో పోలీసులు 7గురు, ఇతరులు 63 మంది మొత్తం 70 మంది రక్తదాన శిబిరంలో పాల్గొన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు శ్లాఘనీయం



విజయనగరం: శత్రు దేశాల నుండి దేశాన్ని కాపాడే వీర జవానులు, దేశంలో శాంతి భద్రతలను రక్షించే పోలీసు బలగాలు దేశానికి విస్తృతమైన సేవందిస్తున్నాయి. 1959 అక్టోబరు 21న హిమాలయాల్లోని ఆక్సాయ్‌చిన్ అనే ప్రాంతంలో గస్తీ తిరుగుతున్న 10 మంది సిఆర్పీఎఫ్ జవానులను శత్రుదేశ సైనికులు హతమార్చాయి. అప్పటి నుండి దేశ భద్రతకు ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు వీరులను స్మరించుకుంటూ ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకొంటున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతున్న పోలీసుల సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతూనే ఉంది. అయినప్పటికీ విధి నిర్వహణలో రాజీలేని పోరాటాలు జరిపి తీవ్రవాద చర్యలను ఎదిరించడంలోను, శాంతిభద్రతల పరిరక్షణలోను కీలకమైన పాత్రను పోషిస్తునే ఉన్నారు. విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఇప్పటి వరకు శాంతి భద్రతల పరిరక్షణలో ఒకరు, తీవ్రవాద ప్రతీకార దాడులలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్రజల రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీసులు నేడు భౌతికంగా మన మధ్య లేకున్నా, వారుచేసిన సేవలు శ్లాఘనీయం.

# స్పీడ్ బోట్ వేట నిషేధించాలి - బోటు యజమానుల నిరసన
## ఎమ్మెల్యే సమక్షంలో విఫలమైన చర్చలు

కాకినాడ : సముద్రంలో స్పీడ్ బోట్ వేట నిషేధించేలా చర్యలు చేపట్టాలని చిన్నబోటు యజమానుల సంఘం ఆధ్వర్యంలో కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కలసి వినతి పత్రం సమర్పించి ఎమ్మెల్యేతో చర్చించారు. చర్చలు విఫలం కావడంతో గంగ పుత్రులు నిరవధిక సమ్మెను ప్రకటించారు.సముద్రంపై వేటకు వెళ్లే స్టీమ్ ఇంజన్ బోట్లు నిలిపివేస్తున్నట్లు బోటు యజమానులు ప్రకటించారు. విశాఖపట్టణంలో స్పీడ్ బోట్లను ఆపిన విధంగా కాకినాడలో బోట్లు వేటను ఆపే వరకు తాము వేటకు వెళ్లమని కాకినాడకు చెందిన బోటు యజమానులు ప్రకటించారు. ఈ విషయంపై ఒకటి,రెండు రోజుల్లో కలెక్టర్ కార్తికేయ మిశ్రాను కలసి తమ గోడు వెళ్ళబుచ్చుతామని వారుతెలిపారు.

## ఈతకోటలో మన ఊరు మన పోలీస్

రావులపాలెం : ఈతకోట పంచాయితీ ఆవరణలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో మన ఊరు మన పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ స్థానికులు దొంగతనాలపై అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు సంచరిస్తుంటే తమకు సమాచారం అందించాలని తెలిపారు. యాత్రలకు, ఊర్లకు వెళ్ళదలిస్తే ఇంటి ప్రక్క వార్కి, స్థానిక పోలీస్ స్టేషనులో సమాచారం అందించి వెళ్ళాలని తెలిపారు. ప్రజలు సహకరించాలని, ఈకార్యక్రమంలో ఈఓ పిఆర్‌డి కృష్ణారావు, గ్రామ పెద్దలు, ప్రజలు, పోలీస్ ఎ బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

# రిటైయిల్ రంగంలో విస్తృత అవకాశాలు
## యువత అవకాశాలను ఒడిసి పట్టాలి - హెచ్‌పిసిఎల్ సీనియర్ మేనేజర్ దాస్



విశాఖపట్నం: రిటైయిల్ మార్కటింగ్ రంగంలో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయని హెచ్‌పిసిఎల్ సీనియర్ మేనేజర్ సి.వి.ఎన్ దాస్ అన్నారు. శనివారం ఉదయం నగరంలో ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా నిర్వహిస్తున్న రిటైల్ మార్కెటింగ్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రత్యక్ష శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం శిక్షణ కేంద్రంలో అందుబాటులో ఉంచిన వసతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ రిటైయిల్ మార్కెటింగ్ రంగం శరవేగంగా విస్తరిస్తోందని, ఈ రంగంలో లభిస్తున్న ఉపాధి అవకాశాలను ఒడిసిపట్టుకునే దిశగా యువత పనిచేయాలని సూచించారు.

శిక్షణ కేంద్రం కంప్యూటర్ ప్రయోగశాలను హెచ్‌పిసిఎల్ సీనియర్ మేనేజర్ జె.మహేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతకు రిటైయిల్ రంగంలో విభిన్నశాఖలపై విస్తృత స్థాయిలో సంపూర్ణ శిక్షణ అందించే విధంగా వసతులు కల్పన చేయడం మంచి పరిణామమన్నారు. హెచ్‌పిసిఎల్ మేనేజర్(హెచ్ఆర్) పి.శ్రీనివాస్ విద్యార్థుల తరగతి గదులను ప్రారంభించారు. విద్యార్థులకు అధునాతన వాతావరణంలో ప్రత్యక్ష శిక్షణ అందించడానికి ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా సంపూర్ణ వసతులను కల్పన చేసిందన్నారు. ఇగ్నైట్ స్కిల్స్ ఇండియా చైర్మన్ బి.రమణ మాట్లాడుతూ రిటైయిల్ రంగంలో అవసరమైన పూర్తిస్థాయిలో మానవ వనరులను తీర్చిదిద్ది సంస్థలకు అందించే దిశగా తమ సంస్థ పనిచేస్తుందన్నారు. త్వరలో తమ సంస్థ నుంచి రిటైయిల్ రంగంలో యువతకు అవసరమైన శిక్షణ తరగతులను ప్రారంభించడం జరుగుతుందన్నారు. సంస్థ సిఇఓ బి.వంశీ క్రిష్ణ మాట్లాడుతూ వినియోగదారుడు సంస్థలో అడుగిడిన దగ్గర నుంచి వస్తువులు కొనులోగు చేసే వరకు అతనికి పూర్తి సమన్వయం, సహకారం అందిస్తూ సంస్థ ప్రగతిలో ఉద్యోగుల భాగస్వామ్యం ఎంతో కీలకంగా ఉంటుందన్నారు. దీనిని సమర్థంగా నిర్వహించే నిపుణులు తీర్చిదిద్దడానికి అనువైన వసతులను కల్పించడం జరిగిందన్నారు.రిటైలింగ్ రంగంలో ఉచిత నైపుణ్య శిక్షణ కోర్సుల్లో చేరేవారు www.igniteskillsindia.com వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ నవాజ్ షరీఫ్, సెంటర్ హెడ్ సల్మా, సిఓఓ సింధూర తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులుగా 'సంసాని'

అమలాపురం : బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులుగా సీనియర్ బిజెపి నాయకులు సంసాని వెంకటరత్నకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు జె.రామ్మోహనరావు నుండి ఉత్తర్వులు అందినట్లు సంసాని తెలిపారు. 1989-90లో కేంద్రంలోని వీపీ సింగ్ ప్రభుత్వం తెచ్చిన ఓబీసీలకు విద్య, ఉద్యోగాలలో 27 శాతం రిజర్వేషన్లు కల్పించే మండల్ కమీషన్ బిల్లుకు' అనుకూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్య విద్యార్థి సంఘాల తరుపున కోనసీమ రిజర్వేషన్ల పోరాట సమితి కన్వీనర్‌గా పనిచేసారు. 1992 నవంబరు 6లో వివాదాస్పద కట్టడం బాబ్రీ మసీదు కూల్చడంలో జరిగిన కరసేవకు అమలాపురం నుండి పాల్గొన్నారు. 1993లో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ఆర్ఎస్ఎస్ ప్రథమ శిక్షావర్గ పూర్తిచేసారు. అనంతరం 1994 సంవత్సరంలో బీజేపీలో సాధారణ సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం అంచలంచెలుగా పార్టీలో వివిధ బాధ్యతలను చేపట్టారు. బిజెపి జిల్లా యువమోర్చా కార్యవర్గ సభ్యులుగా, అమలాపురం పట్టణ యువమోర్చా అధ్యక్షులుగా, అమలాపురం బిజెపి ప్రధాన కార్యదర్శిగా, అమలాపురం బిజెపి మున్సిపల్ ఇన్‌ఛార్జిగా, బిజెపి జిల్లా యువమోర్చా అధ్యక్షులుగా ఉమ్మడి రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులుగా పనిచేసారు. అంతేకాకుండా అంబేద్కర్ సేవా సమితి ఉపాధ్యక్షులుగా గత కొన్ని సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ పదవి రావడానికి విశేష కృషిచేసిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర బిజెపి కార్యదర్శి, ఆల్డా మాజీ చైర్మన్ యాళ్ళ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మానేపల్లి అయ్యాజీవేమా, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి.నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పారిస్ యాత్ర



అందం, అమాయకత్వం, చిలిపితనం కలబోసిన పదహారణాల తెలుగమ్మాయి మహాలక్ష్మి. ఇల్లు, కుటుంబసభ్యులే సర్వస్వంగా బతికే ఆమె కొన్ని పరిస్థితుల కారణంగా ఒంటరిగా పారిస్‌కు ప్రయాణమవ్వాల్సివస్తుంది. ఈ ప్రయాణంలో ఆమెకు ఎలాంటి అనుభవాలు ఎదురయ్యాయి? జీవితంలో ఎదురైన కొన్ని సంఘటనలు అమాయకురాలైన ఆమెను శక్తివంతురాలిగా ఎలా తీర్చిదిద్దాయో తెలియాలంటే మా సినిమా చూడాల్సిందే అంటోంది తమన్నా. ఆమె కథానాయికగా నటిస్తున్న చిత్రం దటీజ్ మహాలక్ష్మి. బాలీవుడ్ చిత్రం క్వీన్ ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాను మీడియెంట్ ఇంటర్నేషనల్ పతాకంపై మను కుమరన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది. నిర్మాత మాట్లాడుతూ స్ఫూర్తిదాయక కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రమిది. జీవితాన్వేషణలో ఓ యువతి తెలుసుకున్న వాస్తవాలేమిటన్నది ఆసక్తిని పంచుతాయి. ఐఫిల్‌టవర్ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలో టీజర్ విడుదలచేస్తాం అని తెలిపారు.

# చిత్రభాను

## నెం.1 స్థానంలో అరవింద సమేత...





యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అరవింద సమేత' బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల పరంగా దూసుకెళుతోంది. ఎన్టీఆర్ కెరీర్లో ఉన్నటి వరకు వచ్చిన సినిమాల రికార్డులన్నింటినీ కేవలం 8 రోజుల్లో బద్దలు కొట్టేసి నెం.1 స్థానం దక్కించుకుంది. దీంతో పాటు త్రివిక్రమ్ కెరీర్లో సైతం హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన చిత్రంగా నిలిచింది. ఇప్పటి వరకు ఎన్టీఆర్ కెరీర్లో 'జై లవ కుశ', 'జనతా గ్యారేజ్' చిత్రాలు హయ్యెస్ట్ గ్రాస్ వసూలు చేసిన చిత్రాలుగా అగ్రస్థానంలో ఉన్నాయి. ఈ రెండు చిత్రాల లైఫ్ టైమ్ గ్రాస్ రికార్డులను 'అరవింద సమేత' అధిగమించి టాప్ పొజిషన్ దక్కించుకుంది. అరవింద సమేత' చిత్రం ఫస్ట్ వీకెండ్ నుంచే రికార్డుల మోత ప్రారంభించింది. తొలి 4 రోజుల్లోనే రూ. 111.80 కోట్లకుపైగా వసూలు చేసి ఈ ఏడాది విడుదలైన రంగస్థలం, భరత్ అనే నేను రికార్డులను అధిగమించి ఫస్ట్ వీకెండ్ హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచింది. ఇప్పటి వరకు వచ్చిన టోటల్ గ్రాస్ తొలి వారాంతం తర్వాత అరవింద సమేత' జోరు కాస్త తగ్గింది. ఫస్ట్ వీకెండ్ 4 రోజుల్లో రూ. 11.80 కోట్లు వసూలు చేయగా, మిగిలిన నాలుగు వీక్ డేస్‌లో రూ. 23.20 కోట్ల గ్రాస్ రాబట్టింది. దీంతో టోటల్ 8 డేస్ గ్రాస్ రూ. 135 కోట్లకు చేరుకుంది. ఎన్టీఆర్, త్రివిక్రమ్ గత రికార్డులు బద్దలు ఎన్టీఆర్ గత చిత్రాలైన జై లవ కుశ' లైఫ్ టైమ్ కలెక్షన్ రూ. 131 కోట్లు కాగా... జనతా గ్యారేజ్ రూ. 134 కోట్లు రాబట్టింది. ఈ రెండు చిత్రాలను జనతా గ్యారేజ్' కేవలం 8 రోజుల్లోనే అధిగమించింది. ఇక త్రివిక్రమ్ గత సినిమా కంటే హయ్యెస్ట్ కలెక్షన్ సాధించిన చిత్రంగా జనతా గ్యారేజ్' నిలిచింది.

లాభాలు రావాలంటే..

అరవింద సమేత' వరల్డ్ వైడ్ థియేట్రికల్ రైట్స్ రూ. 92 కోట్లు అమ్మారు. డిస్ట్రిబ్యూటర్స్ లాభ పడాలంటే రూ. 93 కోట్ల షేర్ వసూలవ్వాలి. అయితే ఇప్పటి వరకు రూ. 81 కోట్లు షేర్ వచ్చినట్లు సమాచారం. లాభాలు రావాలంటే ఈ చిత్రం మరో 15 కోట్ల షేర్ రాబట్టాల్సి ఉంది.

## బాలీవుడ్‌లో నటిపై డైరెక్టర్ చిత్రహింసలు





బాలీవుడ్‌లో మరో కీచక పర్వం వెలుగు చూసింది. ఈ సారి ప్రముఖ నిర్మాత, దర్శకుడు విపుల్ షాపై అందాల తార, ఇరాన్‌కు చెందిన మోడల్ ఇల్నాజ్ నొరౌజీ ఆరోపణలు ఎక్కుపెట్టింది. నమస్తే ఇంగ్లండ్ సినిమా షూటింగ్‌కు ముందు తనను లైంగికంగా వేధించాడు అని ఆమె తీవ్ర ఆరోపణలు చేసింది. సినిమాలో ఆఫర్ ఇస్తానని చెప్పి మూడు నెలలు నన్ను చిత్ర హింసలు పెట్టారని భయంకరమైన విషయాలను బయటపెట్టింది. తనకంటే ముందు జాక్వలైన్ ఫెర్నాండేజ్‌కు ఆఫర్ ఇచ్చినప్పటికీ విపుల్ ప్రవర్తన కారణంగా ఆమె దానిని తిరస్కరించిందని ఇల్నాజ్ పేర్కొన్నారు. వివరాల్లోకి వెళితే.. నమస్తే ఇంగ్లండ్ సినిమా కోసం పాటియాలాకు ఆడిషన్స్‌కు పిలిచి పలుసార్లు నన్ను ముద్దు పెట్టుకొనేందుకు ప్రయత్నించాడు. నా పిరుదులు పట్టుకొని తనపైకి లాక్కొనేందుకు ప్రయత్నించే వాడు. ఇలా చాలా సార్లు నన్ను లైంగికంగా వేధించాడు. చివరికి నన్ను ఆడిషన్ కూడా చేయలేదు అని ఇల్నాజ్ వెల్లడించింది. మూడు నెలలపాటు చిత్రహింస ఆడిషన్స్ పేరుతో నన్ను మూడు నెలలు చిత్రహింసలు పెట్టారు. ఆఫర్ కోసం అన్నీ భరించాను. చివరికి ఆడిషన్ చేసే బాధ్యతను క్యాస్టింగ్ డైరెక్టర్ హనీ ట్రెహాన్‌కు అప్పగించారు. ఒకవేళ నేను విపుల్‌తో పడుకొంటే నాకు ఆ సినిమాలో అవకాశం దక్కేది. ఆయన ఆఫీస్‌కు వెళ్లిన ప్రతీసారి ఏదో రకంగా నన్ను తాకడానికి, ముద్దు పెట్టుకొనేందుకు ప్రయత్నించేవాడు. నాపై దారుణంగా కామెంట్లు నమస్తే ఇంగ్లండ్ సినిమా కోసం నేను ఆరుసార్లు ఆడిషన్స్‌కు వెళ్లాను. నేను నటనకు పనికిరాను అనే విధంగా కామెంట్లు చేసేవాడు. ఆయన మాటలతో నా కాన్ఫిడెన్స్ దిగజారేది. ఆ తర్వాత తనకు కావాల్సింది ఇచ్చే వరకు, నాతో దగ్గరయ్యేందుకు మాత్రమే ఆడిషన్స్ నిర్వహణ ఎపిసోడ్ కొనసాగించాడని అర్థమైంది.

## ప్రభాస్ పెళ్లి గురించి హాట్ టాపిక్...



యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అక్టోబర్ 23న 39వ వసంతంలోకి అడుగు పెడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల తన ఫేస్ బుక్ పేజీ ద్వారా 23న ఓ స్పెషల్ న్యూస్ మీతో పంచుకోబోతున్నాను అని చెప్పడంతో ప్రభాస్ నుంచి ఎలాంటి గుడ్ న్యూస్ రాబోతోంది అని ఫ్యాన్స్ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఆ రోజు 'సాహో' సినిమాకు సంబంధించిన సర్‌ప్రైజ్‌తో పాటు ప్రభాస్ వ్యక్తిగత జీవితానికి సంబంధించి శుభవార్త వినే అవకాశం ఉందంటున్నారు. అది మరేదో కాదు బాహుబలి స్టార్ పెళ్లి వార్త అనే అని అంటున్నారు. ప్రభాస్ గుంటూరుకు చెందిన అమ్మాయిని పెళ్లాడబోతున్నాడనే వార్తలు ప్రచారంలోకి రావడంతో అక్కడి అభిమానుల్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రభాస్ పెళ్లాడబోయే అమ్మాయి ఎవరయి ఉంటారు? అని ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ప్రభాస్ పెదనాన్న కృష్ణం రాజు, ఇతర కుటుంబ సభ్యులు కొన్ని రోజులుగా వధువును వెతికే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఎట్టకేలకు ప్రభాస్‌కు సరిజోడైన అమ్మాయిని గుంటూరులో కనుకొన్నారట. ప్రభాస్ కూడా ఓకే చెప్పడంతో ఫైనల్ అయినట్లు తెలుస్తోంది. ఆవిడ ప్రభాస్ బంధువుల అమ్మాయే అని అంటున్నారు. అక్టోబర్ 23న ఇందుకు పూర్తి వివరాలు రివీలయ్యే అవకాశం ఉంది. కొన్ని రోజులుగా ప్రభాస్, అనుష్క పెళ్లి చేసుకోబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇద్దరూ ఈవిషయాన్ని ఖండించినా రూమర్స్ మాత్రం ఆగడం లేదు. ఇటీవల ప్రభాస్‌ను కలిసేందుకు అనుష్క విదేశాలకు వెళ్లినట్లు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. గుంటూరు మ్యాటర్ తర్వాత ప్రభాస్-అనుష్క పెళ్లి వార్తల్లో నిజం లేదని చాలా మంది నమ్ముతున్నారు. ప్రభాస్ సినిమాల విషయానికొస్తే... బాహుబలి తర్వాత ప్రభాస్ నటిస్తున్న సాహో' మూవీ షూటింగ్ చివరి దశలో ఉంది. సుజీత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం 2019లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. దీంతో పాటు కెకె రాధామోహన్ దర్శకత్వంలో మరో సినిమాలో సైతం ప్రభాస్ నటిస్తున్నారు. గోపీకృష్ణ మూవీస్, యూవి క్రియేషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## నన్ను తప్పుగా అర్థం చేసుకోవద్దు

# అనసూయ



అనసూయ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'కథనం'. రాజేష్ నాదెండ్ల దర్శకత్వం వహిస్తున్నారు. ది మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో గాయత్రి ఫిలింస్ బ్యానర్‌పై బట్టిపాటి నరేంద్రరెడ్డి, సర్మా చుక్క నిర్మిస్తున్నారు. సునీల్ కశ్యప్ సంగీతం అందిస్తున్నారు.

విజయ దశమి సందర్భంగా ఈ చిత్రానికి ఫస్ట్ లుక్ పోస్టర్ అనసూయ తన ట్విట్టర్ ద్వారా విడుదల చేశారు. అయితే పోస్టర్ చూసిన చాలా మంది ఇది లేడీ ఓరియెండ్ సినిమా అని, ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ అయి ఉంటుందని వ్యాఖ్యానించడంతో ఆమెకు కోపం వచ్చింది. నా సినిమా రిలీజ్ అవుతుందంటే చాలా ప్రశ్నలు వేస్తుంటారు. ఒక సినిమాను మేల్ యాక్టర్ లీడ్ చేస్తే, ఆయన ఫోటోలతో పోస్టర్ రిలీజ్ చేస్తే ఎవరూ దాన్ని మేల్ ఓరియెంటెడ్ సినిమా అనరు. అదే ఫిమేల్ యాక్టర్ లీడ్ రోల్ చేస్తే ఆమె ఫోటోతో పోస్టర్ రిలీజ్ చేస్తే దాన్ని ఫిమేల్ ఓరియోంటెడ్, ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ అంటూ కామెంట్ చేస్తారు... అంటూ అనసూయ అసంతృప్తి వ్యక్తం చేశారు. నేను చెప్పే విషయాన్ని ఎవరూ తప్పుగా అర్థం చేసుకోవద్దు. మనం అందరం దీని గురించి జెన్యూన్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉంది. నటుల పని తమకు ఇచ్చిన క్యారెక్టర్స్ లో నటించడమేకదా. ఏ సినిమాలో అయినా ఆయా పాత్రల పరిధి మేరకు అవి ముఖ్యమైన పాత్రలే. మేల్ పాత్రలు లేకుండా ఫిమేల్ పాత్రలు, ఫిమేల్ పాత్రలు లేకుండా మేల్ పాత్రలు పండవు... ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని అనసూయ అన్నారు. మేమంతా సినిమాల్లో పాత్రల్ని పోషిస్తున్నాం. సరైన విధంగా మమ్మల్ని పిలవాలిస్తే బావుంటుంది. అంతే కానీ ఫిమేల్ ఓరియెంటెడ్, లేడీ సెంట్రిక్ అని పిలవడం సరికాదు. అందులో ఎవరు లీడ్ రోల్ చేస్తే ఆమె లీడ్ రోల్ చేస్తున్న సినిమా, లేదా అతడు లీడ్ రోల్ చేస్తున్న సినిమా అంటే సరిపోతుంది కదా... అంటూ అనసూయ వ్యాఖ్యానించారు

# క్రికెట్‌కు ప్రవీణ్ గుడ్‌బై



దిల్లీ: భారమైన హృదయంతో గుడ్‌బై చెప్తున్నా అంటూ క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్‌లకు భారత సీమర్ ప్రవీణ్ కుమార్ శనివారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 11 సంవత్సరాల సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు ట్విటర్ వేదికగా అభిమానులకు వీడ్కోలు సందేశం పంపించాడు. అది గొప్ప ప్రయాణం. అద్భుతమైన జీవితం. నా తొలిప్రేమకు భారమైన హృదయంతో వీడ్కోలు చెప్తున్నా. కానీ, భారత్ క్రికెట్ ఉన్నంత కాలం టెస్టుల్లో 268 నంబర్, వన్డేల్లో 170 నంబర్ నాతోనే ఉంటుంది. నా కలను నిజం చేసుకోవడానికి సహకరించిన బీసీసీఐ, యూపీసీఏకు కృతజ్ఞతలు అని ట్వీట్ చేయడంతో పాటు క్రికెట్ మేరీజాన్ అంటూ హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశాడు. జయపుర్లో 2007లో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన ప్రవీణ్ 10 ఓవర్లలో ఒక్క వికెట్ కూడా తీయలేదు. అలాగే కేవలం 12 పరుగులు మాత్రమే చేశాడు. కానీ, దాని తరవాత నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో స్వింగ్ బౌలర్‌గా అతి తక్కువ కాలంలోనే మంచి పేరు సొంతం చేసుకున్నాడు. ముఖ్యంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో తన ఉనికిని చాటాడు.

68 వన్డే మ్యాచుల్లో 36.02 సగటుతో 77 వికెట్లు తీశాడు. 50 ఓవర్ల ఫార్మాట్లలో మంచి ఆటతీరు కనబరిచిన అతడు రెడ్ బాల్ క్రికెట్లో మాత్రం దాన్ని పునరావృతం చేయలేకపోయాడు. ఆడిన 6 టెస్టుల్లో 25.81 సగటుతో 27 వికెట్లు తీశాడు. ఈ 32 ఏళ్ల సీమర్ 10 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లకు ప్రాతినిధ్యం వహించాడు.

నాకు దేనికి విచారం లేదు. క్రికెట్‌ను నేను హృదయంతో ఆడాను. టీమిండియా తరపున ఆడటానికి యూపీ నుంచి ఎంతో మంది బౌలర్లు ఎదురు చూస్తున్నారు. వారి కెరీర్ మీద నా వల్ల ప్రభావం పడకూడదు. నా సమయం అయిపోయింది. దాన్ని నేను అంగీకరించాను. దేవుడు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు సంతోషంగా ఉంది. నేను బౌలింగ్ కోచ్‌గా మారాలనుకుంటున్నా. నాకు ఆ ప్రతిభ ఉందని అందరికీ తెలుసు. దాంట్లో నేను మనస్ఫూర్తిగా పనిచేయగలను. నా అనుభవాలను యువతరానికి పంచాలనుకుంటున్నా అని ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించాడు.

# న్యాయస్థానాలు మన దేశానికి ధర్మస్థానాలు

- సనాతన ధర్మాన్ని ఖండించే హక్కు ఏ వ్యవస్థకూ లేదు
- హిందూ సాంప్రదాయంలో స్త్రీమూర్తికి ప్రత్యేక స్థానం
- శబరిమల ఆచారాలను గౌరవించాలి
- శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖ సిటీః శబరిమల ఆలయం మతపరమైన విశ్వాసాలతో ముడిపడిందని, ఈ విషయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉందని, న్యాయస్థానాలే మన భారత దేశానికి ధర్మ స్థానాలని షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి పేర్కొన్నారు. ఎరుమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయ్యప్ప, భవానీ, శివ దీక్షదారులకు ఉచితంగా గత అయిదు సంవత్సరముల నుండి నిత్య అన్నప్రసాద వితరణ గావించడం బహుదానందంగా ఉందని సేవా ట్రస్ట్ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మహాస్వామి మాట్లాడుతూ సనాతన భారత దేశంలో ఆచారాలతో పాటు న్యాస్థానాలపైనా ప్రజలకు నమ్మకం ఉందని అన్నారు. అయితే సనాతన ధర్మాకి గొడ్డలి పెట్టులా వ్యవహరిస్తున్న తీరు ఏ వ్యవస్థకూ లేదని శ్రీచరణులు హితవు పలికారు. హిందూ సాంప్రదాయంలో స్త్రీ మూర్తికి ప్రత్యేక స్థానం ఉందని, స్త్రీని తల్లిగా, దేవతగా కొలిచే భారత సాంప్రదాయం ఉత్కృష్టమైనదని, అటువంటి వారే ఆలయ సాంప్రదాయాలకు భిన్నంగా ప్రవర్తించడం సరికాదని అన్నారు. అయ్యప్ప దీక్ష 41 రోజులు నియమ నిష్టలతో కఠోరమైన బ్రహ్మచర్యాన్ని పాటించడం సాంప్రదాయంగా వస్తోంది. మహిళలకు 41 రోజుల దీక్ష కాలంలో ఇబ్బందులు వస్తుంటాయని, అందువల్ల వారికి ఆలయ ప్రవేశం నిషిద్ధమని శాస్త్రాలు, పూర్వీకులు, రుషులు నొక్కివక్కాణించారు. సనాతన ధర్మం హిందువుల యొక్క హక్కుఅని, ఈ హక్కులను కాలరాసే అధికారం ఏ వ్యవస్థకూ లేదని భక్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రతీ హిందువూ మన సాంప్రదాయాలని కాపాడుకోవలసిన అవసరం ఆసన్నమైనదని అన్నారు.

### అయ్యప్ప కృపాకటాక్షాలతో విజయం తథ్యం
### డాక్టర్ పీవీఆర్‌ను ఆశీర్వదించిన మహాస్వామి

ఎరుమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్ వారు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యుడు, కళా ఆసుపత్రి అధినేత, విశాఖ దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తికి మహాస్వామి తన దీవెనలను అందజేశారు. సేవా ట్రస్ట్ సభ్యులు నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణ 41 రోజులకు కావలసిన స్వచ్ఛమైన ఆవుపాలను (రోజుకు 100 లీటర్లు) తన డైరీ ఫాంనుండి డాక్టర్ పీవీఆర్ అందజేస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు స్వామికి తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీచరణులు డాక్టర్ రమణమూర్తిని ఉద్దేశించి మాట్లాడుతూ దేవతామూర్తుల ఆరాధనలో ఉన్న ఏ వ్యక్తికైనా విజయం తనంతటతానుగానే వరిస్తుందని, ఇప్పటి వరకు డాక్టర్‌గా చేసిన సేవా కార్యక్రమాలతో పాటు ప్రజా క్షేత్రంలోకూడా పదిమందికీ ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని మహాస్వామి హితవు పలికారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలతో డాక్టర్ పీవీఆర్‌కు విజయం తథ్యమని శ్రీచరణులు తన దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తర పీఠాధిపతి కిరణ్ కుమార్ శర్మ (బాల స్వామి), సేవా ట్రస్ట్ సభ్యులు, ప్రముఖ సిటీ నటి, సంఘ సేవకురాలు (ఓ మల్లి ఫేం) రమ్యశ్రీ, వానప్రస్థ ఆశ్రమం వ్యవస్థాపకుడు రొబ్బి శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఐక్యరాజ్య సమితి పై 24న గీతం జాతీయ సదస్సు

సాగర్‌నగర్ః ఐక్యరాజ్య సమితి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24వ తేదీన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా '21వ శతాబ్ధిలో ఐక్యరాజ్య సమితి:ప్రపంచ రాజీకీయాలు, భారత విదేశీవిధానం'పై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఇన్‌ఛార్జి డైరక్టర్ బి.నళిని తెలిపారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిపుణులు, వివిధ రంగాలకు చెందిన పరిశోధకులు ఈ సదస్సుకు హజరవుతున్నారని పేర్కొన్నారు. ప్రపంచంలోని వివిధ దేశాల మద్య ఆర్థిక, రాజకీయ సంబంధాలు, అగ్రరాజ్యాల పాత్ర, భారత దేశ విదేశాంగ విధానం పై చర్చలు ఉంటాయన్నారు. ఈ సదస్సులో పాల్గొన దలచిన వారు ముందుగా తమ పేర్లను స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్‌లో నమోదు చేయించు కోవాలసిందిగా సూచించారు. ఫోన్ ద్వారా నెం:0891-2840317 మరియు 9899959478 లతో సంప్రదించ వచ్చునన్నారు.

## నిత్యాన్న ప్రదాత అన్నపూర్ణాదేవి

- అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే
- డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి



విశాఖపట్నంః నిత్యాన్నదానేశ్వరి, నిటలాక్ష ప్రాణేశ్వరిగా దుర్గమ్మను శరన్నవరాత్రులలో అర్చించడం పరిపాటి. అటువంటి అన్నపూర్ణాదేవి విశాఖ వాసులకు అన్నపానాదులకు లోటు లేకుండా చూడాలని కోరుకుంటూ దేవి నవరాత్రులలో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 15వ వార్డు శ్రీ సంపత్ వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో పాలికల వీధి, దొండపర్తిలో ఏర్పాటు చేసిన దుర్గమ్మవారిని దక్షిణ నియోజకవర్గ వైయస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ పీవీఆర్ మాట్లాడుతూ అమ్మవారు సకల జీవరాశులకు అన్నాన్ని ప్రసాదిస్తుందని అన్నారు. అన్నార్తులకు ఆకలి బాధను నివారింపజేసేందుకు తల్లిలా అందరినీ ఆదుకోవాలన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి, ప్రసాద్, మురళి, విశ్వనాధం, ఈశ్వరరావు, కిరణ్, రాజు, విజయ్, కోటేశ్వరరావు, రూపా, నిర్మల, దేవి, అన్నపూర్ణ మరియు దొండపర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## 32వ వార్డులో అన్నదానం
### ముఖ్య అతిథిగా పాల్గొన్న కె.కె.రాజు



32వ వార్డు అబిద్ నగర్ న్యూ ఇందిరా కీలాద్రి యూత్ అసోసియేషన్ వారి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, 32వ వార్డు ప్రెసిడెంట్ కె.వి బాబా మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 48వ వార్డులో..
### అమ్మవారిని దర్శించుకున్న మళ్ల విజయప్రసాద్



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 48వ వార్డు అశోక్ నగర్‌లో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలో పాల్గోన్న విశాఖ నగర వైఎస్ఆర్ కాంగ్రెస్ ఎపార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మళ్ళ విజయప్రసాద్, తదితరులు.

## భారత్ లక్ష్యంగా కొత్త క్షిపణి వ్యవస్థ
### మళ్లీ యుద్ధ మేఘాలు -- పాకిస్తాన్



పాకిస్తాన్ః రష్యా నుంచి ఎస్ 400 క్షిపణి వ్యవస్థ భారత్ కొనుగోలు చేయడం వల్ల ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో మళ్లీ యుద్ధమేఘాలు అలుముకుంటాయని పాకిస్తాన్ పేర్కొంది. బాలస్టిక్ క్షిపణి వ్యవస్థను ఏర్పాటు చేసుకునేందుకు భారత్ వివిధ మార్గాలను అన్వేషిస్తోందని పాక్ ఆరోపించింది. ఎస్ 400 క్షిపణి వ్యవస్థ కొనుగోలుతో శాంతియుతంగా ఉన్న దక్షిణాసియా ప్రాంతం మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటాయని పాక్ పేర్కొంది. అంతేకాదు ఇతర దేశాలు కూడా తమ ఆయుధాల వ్యవస్థ బలోపేతం చేసుకునేందుకు పోటీ పడతాయని పాక్ పేర్కొంది. 5 బిలియన్ అమెరికన్ డాలర్ల మేరా రష్యా నుంచి ఎస్ 400 క్షిపణి వ్యవస్థను కొనుగోలు చేసేందుకు భారత్ ఒప్పందం కుదుర్చుకుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ నెల మొదట్లో భారత పర్యటనకు వచ్చిన సందర్భంగా ఈ ఒప్పందం జరిగింది. ఎస్ 400 క్షిపణి వ్యవస్థ ఉపరితలం నుంచి గాల్లో ఉన్న లక్ష్యాలను చేధించగలదు. ఇది రష్యా రక్షణ వ్యవస్థలోని ప్రధాన ఆయుధాల్లో ఒకటిగా నిలిచింది. 1998లో ఇరుదేశాలు న్యూక్లియర్ టెస్టులు జరిపాయి.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750







## నిజాం ఫ్యాక్టరీకి డబ్బుల్లేవు గానీ..
### కేసీఆర్ ఇంటికి రూ.300 కోట్లా?
### రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
### రాహుల్ గాంధీ

కామారెడ్డి: ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు కానీ, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని కుటుంబ పాలన తీసుకు వచ్చారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో ప్రతీ ఒక్కరిపైన రూ. 2.60 లక్షల అప్పు ఉందని అన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు డబ్బు లేవు కానీ, కేసీఆర్ తన ఇంటి నిర్మాణానికి రూ.300 కోట్లు ఖర్చు చేశారని రాహుల్ అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com